నేటి దినపత్రిక
# సూర్య
అమరావతి
గుంటూరు, కృష్ణా
ఆదివారం
10 మార్చి
2024
పేజీలు 8



# సీఎం పర్యటన ఏర్పాట్ల పరిశీలన

**అధికారులు సమన్వయంతో పనిచేసి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి : జిల్లా కలెక్టర్ ఎస్.డిల్లీరావు**

**ఎన్టీఆర్ జిల్లా బ్యూరో, మార్చి 9, మేజర్ న్యూస్ :** విజయవాడ అర్బన్ పరిధిలో అర్హులైన వారికి నివాస స్థలాలపై పూర్తి హక్కులు కల్పిస్తూ పత్రాలు అందించడంతో పాటు పలు అభివృద్ధి పనులను రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రారంభించనున్న నేపథ్యంలో పర్యటనను విజయవంతం చేసేందుకు వివిధ శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని కలెక్టర్ ఎస్.డిల్లీరావు ఆదేశించారు. ఈ నెల 12 లేదా 13న ముఖ్యమంత్రి విజయవాడ పర్యటన నేపథ్యంలో కలెక్టర్ ఎస్.డిల్లీ రావు.. విజయవాడ పశ్చిమ శాసనసభ్యులు వెలంపల్లి శ్రీనివాసరావు, పోలీస్ కమిషనర్ కాంతిరాణా టాటా, జాయింట్ కలెక్టర్ పి.సంపత్ కుమార్, డిప్యూటీ మేయర్ అవుతు శ్రీశైలజారెడ్డి, విజయవాడ ఆర్డీవో బీహెచ్ భవానీ శంకర్, స్థానిక ప్రజాప్రతినిధులతో కలిసి శనివారం అజిత్ సింగ్ నగర్ మాకినేని బసవ పున్నయ్య స్టేడియంను సందర్శించారు. సభా వేదిక ఏర్పాటు, వివిధ ప్రాంతాల నుంచి వచ్చే వాహనాల పార్కింగ్, ఎక్కడా ఎలాంటి అవాంఛనీయ సంఘటన జరక్కుండా చేపట్టాల్సిన భద్రతా ఏర్పాట్లు, కార్యక్రమానికి హాజరయ్యే లబ్ధిదారులు, ప్రజలు తదితరులకు వేసవి నేపథ్యంలో ప్రత్యేకంగా తీసుకోవాల్సిన చర్యలు, సభాస్థలి ప్రాంగణంలో చేయాల్సిన ఏర్పాట్లు తదితరాలపై చర్చించారు. సీఎం సభాస్థలికి వచ్చే మార్గం, తిరిగి వెళ్లే మార్గాలను కూడా పరిశీలించారు. రెవెన్యూ, పోలీస్, విద్యుత్, మునిసిపల్ తదితర శాఖల అధికారులు సమన్వయంతో తీసుకోవాల్సిన చర్యలపై మార్గనిర్దేశనం చేశారు. మిగతా 2లో

## బీజేపీతో సీట్ల సర్దుబాటుపై
# స్పష్టత

**టీడీపీ అధినేత చంద్రబాబు వెల్లడి**

**నాయకులతో బాబు టెలికాన్ఫరెన్స్**



**గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో :** బీజేపీ, జనసేన పొత్తుతో ఎన్నికలకు వెళ్తున్నామని టీడీపీ అధినేత చంద్రబాబు స్పష్టం చేశారు. పార్టీ ముఖ్యనేతలతో శనివారం దిల్లీ నుంచి ఆయన టెలీకాన్ఫరెన్స్ నిర్వహించారు. "ఐదేళ్లలో జగన్ రాష్ట్రాన్ని దివాలా తీయించారు. ప్రస్తుత పరిస్థితుల్లో రాష్ట్రానికి కేంద్ర 2

## దగాకోరు చంద్రబాబును
# నమ్మకండి



**ఎమ్మెల్యే అనిల్ కుమార్**

**మొవ్వ, మేజర్ న్యూస్ :** 2014 సార్వత్రిక ఎన్నికల్లో 600 పైగా హామీలతో మేనిఫెస్టోను విడుదల చేసి అధికారంలోకి వచ్చాక ఏ ఒక్క హామీని అమలు చేయకుండా ఆంధ్రప్రదేశ్ ప్రజలను దగా చేసిన ప్రజా వంచకుడు చంద్రబాబును నమ్మొద్దని స్థానిక శాసనసభ్యులు కైలే. అనిల్ కుమార్ మహిళలకు పిలుపునిచ్చారు. శనివారం మండల కేంద్రమైన మొవ్వ శ్రీ క్షేత్రయ్య కళ్యాణ మండపంలో వైయస్సార్ చేయూత చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ అధికారం కోసం చంద్రబాబు మిగతా 2లో...



## 750 క్వింటాళ్ల పీడీఎస్ బియ్యం
# పట్టివేత

**వట్టిచెరుకూరులో అక్రమంగా పీడీఎస్ బియ్యం నిల్వలు**

**గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో :** ప్రజా పంపిణి బియ్యము అక్రమ వ్యాపార విషయమై అందిన సమాచార మేరకు జిల్లా పౌర సరఫరాల అధికారి, సిబ్బందితో కలిసి శుక్రవారం రాత్రి నుండి శనివారం మధ్యాహ్నం కొన్ని అనుమానాస్పద రైస్ మిల్లులు, వాహనాలను తనిఖీ చేశారు. ఈ క్రమంలో వట్టిచెరుకూరు, చమళ్ళముడి గ్రామాల్లోని పద్మజ రైస్ మిల్లునకు సంబంధించిన లారీ జీజే 14ఎక్స్ 6767లో 300 క్వింటాళ్ళ పిడిఎఫ్ బియ్యాన్ని ఎలాంటి బిల్లులు లేకుండా అక్రమముగా రవాణా చేస్తున్నట్లు గుర్తించారు.

మిగతా 2లో



## పవిత్ర రంజాన్ మాసానికి
# ప్రత్యేక ఏర్పాట్లు

**మసీదుల వద్ద ట్రాఫిక్, భద్రత తదితరాలపై ప్రత్యేక దృష్టి**

**తాగునీరు, విద్యుత్ సరఫరాకు అంతరాయం లేకుండా చర్యలు**

**జాయింట్ కలెక్టర్ డా. పి.సంపత్ కుమార్**

**ఎన్టీఆర్ జిల్లా బ్యూరో, మార్చి 9, మేజర్ న్యూస్ :** పవిత్ర రంజాన్ మాసంలో ముస్లిం సోదరులు భక్తిశ్రద్ధలతో ఉపవాస దీక్షలు ఆచరిస్తూ ప్రత్యేక ప్రార్థనలు చేస్తారని.. ఈ నేపథ్యంలో గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో వివిధ శాఖల అధికారులు సమన్వయంతో ఏర్పాట్లు చేయాలని జాయింట్ కలెక్టర్ డా. పి.సంపత్ కుమార్ ఆదేశించారు. ఈ నెల 11న చంద్ర దర్శనం ఆధారంగా పవిత్ర రంజాన్ మాసం ప్రారంభం కానున్న నేపథ్యంలో చేయాల్సిన ఏర్పాట్లపై చర్చించేందుకు జాయింట్ కలెక్టర్ సంపత్ కుమార్ అధ్యక్షతన శనివారం కలెక్టరేట్ శ్రీ పింగళి వెంకయ్య సమావేశ మందిరంలో జిల్లా మైనారిటీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో సమన్వయ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో మతపెద్దలతో పాటు రెవెన్యూ, పోలీస్, విద్యుత్, మునిసిపల్, వైద్య ఆరోగ్యం, పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, అగ్నిమాపక తదితర శాఖల అధికారులు హాజరయ్యారు. జాయింట్ కలెక్టర్ సంపత్ కుమార్ మాట్లాడుతూ పవిత్ర రంజాన్ మాసం సందర్భంగా 2లో..

# పవిత్ర రంజాన్ మాసానికి ప్రత్యేక ఏర్పాట్లు



(మొదటిపేజీ తరువాయి)

ముస్లిం సోదరులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా జిల్లా అధికార యంత్రాంగం ఏర్పాట్లు చేస్తుందని.. మత పెద్దల సూచనలను కూడా పరిగణనలోకి తీసుకోవడం జరుగుతుందన్నారు. మసీదుల వద్ద ట్రాఫిక్ సమస్య లేకుండా ఏర్పాట్లు చేయనున్నట్లు తెలిపారు. అవసరం మేరకు బ్యారికేడింగ్ చేయడంతో పాటు ప్రత్యేక భద్రతా చర్యలు తీసుకోనున్నట్లు వెల్లడించారు. తాగునీరు, పారిశుద్ధ్యం, విద్యుత్ సరఫరా తదితరాలపైనా ప్రత్యేకంగా దృష్టిసారించనున్నట్లు తెలిపారు. ప్రతి మసీదు వద్ద అవసరం మేరకు పోలీస్, ట్రాఫిక్ సిబ్బంది ఉండేలా చర్యలు తీసుకోనున్నట్లు వెల్లడించారు. పెద్ద, చారిత్రక మసీదుల వద్ద ప్రత్యేక భద్రతా చర్యలు చేపట్టనున్నట్లు తెలిపారు. ఆరోగ్య శిబిరాలను కూడా ఏర్పాటు చేయాలని సంబంధిత శాఖ అధికారులను ఆదేశించినట్లు వెల్లడించారు. ముఖ్యమైన రోజులు, జాగారం సమయాల్లో ఎక్కడా ఎలాంటి అవాంఛనీయ సంఘటన జరక్కుండా, శాంతిభద్రతలకు విఘాతం కలగకుండా ఏర్పాట్లు చేయనున్నట్లు జాయింట్ కలెక్టర్ సంపత్ కుమార్ వివరించారు. సమావేశం సందర్భంగా మత పెద్దలు పలు సూచనలు చేశారు. సమావేశంలో విజయవాడ, నందిగామ ఆర్డీవోలు బీహెచ్ భవానీ శంకర్, ఎ.రవీంద్ర, జిల్లా మైనారిటీ సంక్షేమ అధికారి షంసున్నీసా బేగం, డీపీవో జయచంద్రగాంధీ, విజయవాడ నగరపాలక సంస్థ అడిషనల్ కమిషనర్ ఎ.మహేష్, డీఎంహెచ్‌వో డా. ఎం.సుహాసిని, డీఎఫ్‌వో ఏవీ శంకరావు తదితరులు హాజరయ్యారు.

# వైభవంగా కల్యాణ సంగమేశ్వర స్వామి కళ్యాణ మహోత్సవం



**నందిగామ, మార్చి 9, మేజర్ న్యూస్ :** దక్షిణ కాశీగా పేరుగాంచిన నందిగామ మండలం దాములూరు కూడలి గ్రామంలో వేంచేసి ఉన్న శ్రీ పార్వతీ సమేత సంగమేశ్వర స్వామి ఆలయ మహాశివరాత్రి కళ్యాణ మహోత్సవ తిరణాలు ఘనంగా నిర్వహిస్తున్నారు. ఆలయ ఈవో వాసిరెడ్డి గోపాల్ ఆలయ కమిటీ చైర్మన్ కనకాల వెంకటేశ్వరావు ధర్మకర్తల మండలి సభ్యుల పర్యవేక్షణలో మహాశివరాత్రి పర్వదినాన అర్ధరాత్రి లింగోద్భవ సమయంలో ఆలయ ప్రాంగణం లోనిపూలతో అలంకరించిన కళ్యాణ వేదికపై ఆలయ అర్చక స్వాముల దాములూరు శ్రీనివాస్ శర్మ ఆధ్వర్యంలో వైదిక సాంప్రదాయ పద్ధతిలో వేదమంత్రోచ్చారణ నడుమ శ్రీ పార్వతీ సమేత సంగమేశ్వర స్వామి దివ్య కళ్యాణం అంగరంగ వైభవంగా నిర్వహించారు. శివనామస్మరణ నడుమ భక్తులు ఆదిదంపతుల దివ్య కళ్యాణం భక్తి పారవశ్యంతో తిలకించారు, శనివారం ఆలయంలో స్వామివారికి రుద్రాభిషేకం రుద్ర హోమం పార్వతీ అమ్మవారికి కుంకుమార్చన పూజలు జరిగాయి. అంబారుపేట పల్లగిరి గట్టు రాఘవాపురం నందిగామ మునేటి తీరానగల ఓంకారేశ్వర స్వామి మల్లేశ్వర స్వామి రామలింగేశ్వర స్వామి విజ్ఞాన నందీశ్వర స్వామి ఆలయాల్లో లింగోద్భవ సమయంలో స్వామివారికి పంచామృత అభిషేకాలు విభూది చందన కుంకుమ హరిద్ర చూర్ణం పుష్ప అభిషేకాలు కన్నుల పండుగ జరిగాయి, గొల్లమూడి సోమవరం రాఘవపురం శివాలయాలలో స్వామివారికి మహన్యాస పూర్వక రుద్ర బిల్వ పాత్ర పుష్ప అర్చనలు జరిగాయి.

# జిల్లాలో 50 దళితవాడల్లో స్మశానవాటికల కొరకు ప్రభుత్వానికి ప్రతిపాదన

**మచిలీపట్నం, మేజర్‌న్యూస్ :** కృష్ణాజిల్లాలో స్మశానవాటికలు లేని 50 దళితవాడల్లో భూమిని సేకరించి స్మశానవాటికల కేటాయింపు నిమిత్తం రాష్ట్ర ప్రభుత్వ సాంఘిక సంక్షేమశాఖ డైరక్టరు కృష్ణాజిల్లా కలెక్టర్ పి. రాజబాబు ప్రతిపాదనలు సమర్పించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి వై.ఎస్. జగన్మోహనరెడ్డి అసిస్టెంట్ సెక్రటరీ ముత్యాలరాజు ది. 17-09-2022న రాష్ట్రంలోని జిల్లా కలెక్టర్లకు వ్రాసిన లేఖ మేరకు, రాష్ట్ర లోకాయుక్త జస్టిస్ పి. లక్ష్మణరెడ్డి ఆదేశాల మేరకు కృష్ణాజిల్లా కలెక్టర్ ఈ ప్రతిపాదనలను ప్రభుత్వానికి సమర్పించారు. కృష్ణాజిల్లా, ఉయ్యూరుకు చెందిన సామాజిక కార్యకర్త జంపాన శ్రీనివాసగౌడ్ కుమ్మమూరు దళితవాడకు స్మశానవాటిక మంజూరు విషయమై రాష్ట్ర లోకాయుక్త జస్టిస్ పి. లక్ష్మణరెడ్డి కి ది.06-07-2023న ఫిర్యాదు చేయటం జరిగింది. తోట్లవల్లూరు మండలం, కుమ్మమూరు గ్రామ దళితవాడకు స్మశానవాటిక కేటాయింపు విషయమై గౌ. లోకాయుక్తకు సమర్పించిన నివేదికలో కృష్ణాజిల్లా కలెక్టర్ జిల్లాలోని స్మశానవాటికలు లేని 50 దళితవాడల్లో 52 ఎకరాల 45 సెంట్ల భూమిని సేకరించాలని అందు నిమిత్తం 28 కోట్ల 30 లక్షలు నిధులు కేటాయించాలని రాష్ట్ర సాంఘిక సంక్షేమశాఖకు ప్రతిపాదనలు సమర్పించారు. తోట్లవల్లూరు మండలంలో కుమ్మమూరుతో పాటు బొద్దపాడు, భద్రిరాజుపాలెం, గరికపర్రు, గుర్విందపల్లి గ్రామాలల్లో స్మశానవాటికల నిమిత్తం జిల్లా కలెక్టర్ ప్రతిపాదించారు.



# సమాజంలో అసమానతలను రూపుమాపేలా సీఎం జగన్ పాలన

## ఎమ్మెల్యే జగన్ మోహన్ రావు



**చందర్లపాడు, మార్చి 9, మేజర్ న్యూస్:** మండలంలోని "గుడిమెట్ల" గ్రామంలోని ఎస్సీ కాలనీలో గడపగడపకు -మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా శనివారం నాడు గడపకు వెళ్లి ప్రభుత్వం అందజేస్తున్న సంక్షేమ పథకాల బుక్ లెట్ లను శాసనసభ్యులు డాక్టర్ మొండితోక జగన్ మోహన్ రావు ప్రజలకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డి పెద్ద ఎత్తున నిధులు మంజూరు చేస్తున్నారని.. గత ప్రభుత్వాల హయాంలో గ్రామీణ ప్రాంతాలు అభివృద్ధికి ఆమడ దూరంలో నిలిచాయని చెప్పారు. ప్రజలకు నిరంతరం మంచి చేయాలని తపనతో ముఖ్యమంత్రి వైఎస్ జగన్ పనిచేస్తున్నారని.. పారదర్శక పాలన అందించడంతో పాటు నిరుపేదల జీవన ప్రమాణాలు మెరుగుపరిచేందుకు పటిష్ట చర్యలు తీసుకుంటున్నారని తెలిపారు. దేశ చరిత్రలోనే ఏ రాష్ట్రంలో లేనన్ని సంక్షేమ పథకాలను ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డి ప్రవేశపెట్టారని కొనియాడారు. పథకాల అమల్లో పక్షపాత వైఖరి చూపకుండా అన్ని వర్గాలకు అర్హతే ప్రామాణికంగా అందిస్తున్నారని తెలిపారు. నిరుపేదలకు సంక్షేమ పథకాలు అందించి వారి ఆర్థిక అభివృద్ధికి తోడ్పాటు అందిస్తున్నారన్నారు. పేదల మనసెరిగి పాలన చేస్తున్న ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డిని ఆశీర్వదించాలని ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు, వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు, తదితరులు పాల్గొన్నారు.

(మొదటిపేజీ తరువాయి)

## సీఎం పర్యటన ఏర్పాట్ల పరిశీలన



రాష్ట్ర ముఖ్యమంత్రి చేతులమీదుగా కృష్ణా కరకట్ట రెండు, మూడో దశల రక్షణ గోడలతో పాటు రివర్ ఫ్రంట్ అభివృద్ధి పనుల ప్రారంభోత్సవం జరగనున్న నేపథ్యంలో ఆ ప్రాంతాన్ని కూడా కలెక్టర్ డిల్లీరావు.. సీపీ కాంతి రాణా టాటా, జేసీ పి.సంపత్ కుమార్ తదితరులతో కలిసి పరిశీలించారు. కృష్ణలంక, రాణిగారితోట ప్రాంతాన్ని సందర్శించి.. రిటెనింగ్ వాల్స్‌తో పాటు విజయవాడ నగర పాలక సంస్థ చేపడుతున్న పార్కు, సుందరీకరణ పనులను పరిశీలించారు. పనుల సత్వర పూర్తికి సూచనలు చేశారు.

## బీజేపీతో సీట్ల సర్దుబాటుపై స్పష్టత

సహకారం అవసరం. ఆర్థిక విధ్వంసం నుంచి కోలుకోవడానికి కేంద్రంతో కలిసి ఉండాలి. రాష్ట్ర ప్రయోజనాలు దృష్టిలో పెట్టుకుని పొత్తు పెట్టుకున్నాం. పొత్తులో భాగంగా ఎవరికైనా సీటు రాకుంటే నిరుత్సాహపడొద్దు. సీనియర్లు బాధ్యత తీసుకుని పొత్తు అవసరాన్ని నేతలకు వివరించాలి. సీట్ల సర్దుబాటుపై చర్చలు జరిగాయి.. స్పష్టత వచ్చింది. పోటీ చేసే స్థానాలపై మరో సమావేశం తర్వాత నిర్ణయం ఉంటుంది. మా మధ్య ఎలాంటి గందరగోళం లేదు" అని తెలిపారు.

**ఉమ్మడి బహిరంగ సభకు ప్రధాని మోదీ..**

ఈనెల 17న చిలకలూరిపేటలో నిర్వహించే 3 పార్టీల ఉమ్మడి బహిరంగ సభలో ప్రధాని మోదీ పాల్గొంటారని చెప్పారు. ప్రధాని షెడ్యూల్‌లో మార్పులు ఉంటే 18న సభ నిర్వహించేందుకు ఏర్పాట్లు చేయాలని నేతలకు సూచించినట్టు తెలుస్తోంది. పొత్తులో భాగంగా బీజేపీ, జనసేనకు 30 అసెంబ్లీ, 8 పార్లమెంట్ స్థానాలు ఇస్తున్నామని, ఏ పార్టీ ఏ స్థానంలో పోటీ చేస్తుందో రెండ్రోజుల్లో వెల్లడిస్తామని చంద్రబాబు చెప్పినట్టు సమాచారం.

## 750 క్వింటాళ్ల పీడీఎస్ బియ్యం

# పట్టివేత

లారీని, అందు లోని సరుకును స్వాధీనం చేసుకున్నారు.. అనంతరం అదే మండలములోని అనంతవరప్పాడు గ్రామములోని శ్రీవల్లి రైస్ మిల్లునకు సంబంధించిన లారీ నెం. కేఏ56 3547 లో 250 క్వింటాళ్ళ పీడీఎస్ బి అని గుర్తించారు.. సదరు రైసుమిల్లును తనిఖీ చేయగా అందులో 200 క్వింటాళ్ళ పీడీఎస్ బియ్యం అక్రమ నిల్వలు ఉన్నట్లు గుర్తించారు. పై అక్రమ నిల్వల దృష్ట్యా చమళ్ళమూడి రైస్ మిల్లు యజమాని కె. వెంకట సుబ్బారావు, అనంతవరప్పాడు రైస్ మిల్లు యజమాని దివ్వెల హరీష్ లపై 6 ఏ కేసు క్రిమినలర్ కేసులకు నమోదు చేయాలని ఆదేశించారు.. తదుపరి వారి వద్ద నుండి 750 క్వింటాళ్ళ పీడీఎస్ బియ్యాన్ని,, 2 లారీలను స్వాధీనం చేసుకున్నారు. పై విషయాల దృష్ట్యా కార్డుదారులకి రేషను బియ్యమును తమ స్వంతమునకు వినియోగించుకొనవలననియు, ఇతరులకు అమ్ముట నేరమని హెచ్చరించారు. పీడీఎస్ బియ్యముతో అక్రమ వ్యాపారము చేసే వారిపై కఠినమైన చర్యలు తీసుకుంటామని పౌరసరఫరాల శాఖ అధికారులు హెచ్చరించారు. ఈ తనిఖీలలో పి.కోమలి పద్మ, జిల్లా పౌర సరఫరాల అధికారి, యం.పద్మజ, ఎ.శివశంకర్, పి.దుర్గారావు, ఐ.అనిల్ కుమార్, అను, ఉప తహశీల్దారులు పాల్గొని ఉన్నారు.

# దగాకోరు చంద్రబాబును నమ్మకండి

ఏ గడ్డినైనా తింటాడని రాష్ట్రంలో ఇప్పుడు జరుగుతున్న పరిణామాలే తార్కానమని అన్నారు. 2014 ఎన్నికల్లో డ్వాక్రా రైతు రుణమాఫీలు చేస్తానని నమ్మబలికి అధికారంలోకి వచ్చాక ఆ ఊసే ఎత్తకుండా మరల రానున్న సార్వత్రిక ఎన్నికల్లో మరలా మోసం చేయడానికి కుయుక్తులు పన్నుతున్నారని చంద్రబాబు మోసానికి రాష్ట్ర ప్రజలు బలికావద్దని హితవు పలుకుతున్నను అన్నారు సొంత మామని వెన్నుపోటు పొడిచి దొడ్డిదారిన అధికారాన్ని చేక్కించుకున్న ప్రజా వంచకుడు చంద్రబాబుని దుయ్యబట్టారు. ప్రజలందరికీ సంక్షేమ పథకాలు అందిస్తూ ప్రజారాంజిక పాలన పాలన అందిస్తున్న ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డిని తిరిగి ఆశీర్వదించాలని పిలుపునిచ్చారు. అనంతరం అంబేద్కర్ నగర్ వెళ్లే సిసి రోడ్డును ప్రారంభించారు. అలాగే రైతు భరోసా కేంద్రాన్ని ఎమ్మెల్యే ప్రారంభించారు ఈ కార్యక్రమంలో ఎంపీపీ కే ఇందిరా జెడ్పిటిసి సభ్యులు ఆర్ పార్వతి గ్రామ సర్పంచ్ టీ పూర్ణచంద్రరావు పలువురు ప్రజా ప్రతినిధులు అధికారులు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నేతలు పాల్గొన్నారు.

# వైసీపీ జిల్లా ఉపాధ్యక్షునిగా పొనుగుపాటి బాలస్వామి





**మచిలీపట్నం, మేజర్‌న్యూస్ :** వైయస్సార్ కాంగ్రెస్ పార్టీని మరోసారి అధికారం లోకి తెచ్చేందుకు, జగన్ ని తిరిగి ముఖ్యమంత్రిగా చేసుకోవడానికి చిత్తశుద్ధితో పని చేసే ప్రతి ఒక్క నాయకుడికి, కార్యకర్తకు తప్పనిసరిగా గుర్తింపు లభిస్తుం దని దానికి నిదర్శనం బాలస్వామి అని మంత్రి జోగి రమేష్ పేర్కొన్నారు. శని వారం పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడిగా నియమితులైన కలవపాముల గ్రామ సర్పంచ్ పొనుగుపాటి బాలస్వామికి అభినందనలు తెలుపుతూ పార్టీ సిద్ధాంతాలను ఆదర్శాలను ప్రజల్లోకి మరింత విరివిగా తీసుకెళ్లేందుకు పార్టీ అధిష్టానం కల్పిం చిన ఒక గొప్ప అవకాశం అని మంత్రి జోగి రమేష్ తెలియజేశారు. నీతి, నిజాయితీ, నిబద్ధత, క్రమశిక్షణతో వ్యవహరిస్తూ సహచర కార్యకర్తలు నాయకులు, ప్రజా ప్రతినిధులను కలుపుకొని పార్టీ, ప్రభుత్వం చేపట్టే అన్ని కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొనాలని ఈ సందర్భంగా మంత్రి జోగి రమేష్ నూతనంగా ఉపాధ్యక్షుడిగా నియమితులైన బాలస్వామి కి సూచించారు. ఈ సందర్భంగా బాలస్వామి మంత్రి జోగి రమేష్‌కి కృతజ్ఞతలు తెలియజేసిన అనంతరం మాట్లాడుతూ ఒక క్రమశిక్షణ కలిగిన వైసిపి పార్టీ కార్యకర్తగా పార్టీ అభ్యున్నతికి పార్టీ ఆదేశాలకు అనుగుణంగా అహర్నిశలు కృషి చేస్తానని, కార్య కర్తలందరికీ అందుబాటులో ఉండి కార్యకర్తల కష్టసుఖాల్లో పాలుపంచుకుం టూ వారి సమస్యలు తీర్చడానికి మంత్రి జోగి రమేష్ సహాయ సహకారాలతో శక్తి మేరకు పనిచేస్తానని హామీ ఇచ్చారు. అలాగే తనను పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడిగా నియమించడానికి సహకరించిన ప్రతి ఒక్కరికి బాలస్వామి కృతజ్ఞతలు తెలియజేశారు. రానున్న ఎన్నికల్లో పెనమలూరు నియోజకవర్గం లో వైఎస్సీపీ జెండా ఎగరవేయడానికి జోగి రమేష్ ని తిరిగి మంత్రిగా చేయడా నికి, వైయస్.జగన్మోహన్ రెడ్డి ని మరోసారి ముఖ్యమంత్రిగా చూడటానికి తన శక్తివంచన లేకుండా కృషి చేస్తానని ఈ సందర్భంగా బాలస్వామి తెలియజే శారు. ఈ సందర్భంగా పెనమలూరు నియోజకవర్గ ఎన్నికల పరిశీలకులు య ద్లపల్లి రామ సుధీర్, యువ రాష్ట్ర యువ నాయకులు జోగి రాజీవ్, జడ్పిటిసి బాకీ కోటేశ్వరరావు బాబు, జే.సి.ఎస్ మండల ఇన్చార్జి రాచూరు చిరంజీవి, ఉయ్యూరు సర్పంచ్ బాకీ వెంకటరమణ, గండిగుంట సర్పంచ్ గెత్తం విజయ్ కుమార్ తదితరులు బాలస్వామికి అభినందనలు తెలియజేశారు.



## 11 నుంచి సూత్రా సమ్మర్ ఎగ్జిబిషన్ ప్రారంభం

**విజయవాడ మేజర్ న్యూస్ :** సూత్రా ఎగ్జిబిషన్ ఆధ్వర్యంలో విజయవాడ లోని శ్రీ శేష సాయి కళ్యాణ వేదికలో మార్చి 11, 12 తేదీలలో రెండు రోజు లు పాటు సమ్మర్ సేల్ పేరుతో ఎగ్జిబిషన్ నిర్వహిస్తున్నట్లు సూత్ర ప్రతినిధి తెలిపారు. సూత్రా అనేది ఒక ఎగ్జిబిషన్ ఫ్యాషన్ ప్రపంచం అని ఇది ఉత్తమ ఫ్యాషన్స్ కలయికలను అందిస్తుందన్నారు. 11వ తేదీ నుంచి రెండు రోజు లు పాటు జరగనున్న సూత్రా ఎగ్జిబిషన్‌లో దుస్తులు, గౌన్లు, చీరలు, గృహ అలంకరణ వస్తువులు, కాస్మెటిక్స్, పాదరక్షలు, ఉపకరణాలు వగైరా మరె న్నో విభిన్న డిజైనర్ ఉత్పత్తులను ప్రదర్శిస్తామన్నారు. విజయవాడ లోని తమ ఖాతాదారులు కోసం భారతీయత నిండిన అంతర్జాతీయ ఫ్యాషన్లను కలగలిపి ఈ ఎగ్జిబిషన్ ద్వారా అందిస్తామన్నారు. ఈ సూత్రా ఫ్యాషన్ ఎగ్జిబి షన్‌లో దేశంలోని వివిధ ప్రాంతాల నుండి 40 కి పైగా ఎక్కువ మంది ఎగ్జి బిటర్లు తమ ఉత్పత్తులను ప్రదర్శిస్తారన్నారు. దేశ వ్యాప్తంగా నున్న వివిధ కళా కారులు తమ ప్రతిభతో రూపొందించిన వస్త్రాలు వస్తువులు అన్నింటిని ఒకేచోట సూత్రా ఎగ్జిబిషన్ అందుబాటులోనికి తెస్తుందన్నారు. రిషాల్ కల క్షన్స్, బీ జెడ్ క్రియేషన్స్, ఆర్ కే కలెక్షన్, మహాలక్ష్మి జ్యువలర్స్, మాసిమో ఫ్యాషన్ ఉత్పత్తులు, కప్వీ హేండ్ లూమ్, సరోజ్ ఫ్యాషన్, లక్ష్మి హోమ్ ఫ్యాబ్రిక్స్ సంస్థలు, ముంబాయి, కోల్ కత్తా, ఢిల్లీ, నాగపూర్, బనారస్, ఉజ్జయిని, భోపాల్, బెంగుళూరు మొదలైన అనేక నగరాల నుండి నూతన వినూత్నమైన ప్రత్యేక కలెక్షన్లు ఉత్పత్తులను ప్రదర్శిస్తున్నట్లు తెలిపారు.

## పాలిక్యాబ్ మాక్సిమా ప్లస్ గ్రీన్ వైర్ కోసం కొత్త టీవీసీ

POLYCAB
IDEAS. CONNECTED.

**విజయవాడ మేజర్ న్యూస్ :** ప్రముఖ ఎల క్ట్రికల్ గూడ్స్ కంపెనీ పాలిక్యాబ్ ఇండియా, దక్షిణాది మార్కెట్ కోసం రూపొందించిన పాలిక్యాబ్ మాక్సిమా ప్లస్ గ్రీన్ వైర్‌ను ప్రదర్శిం చేందుకు ఎక్స్‌ట్రా సేఫ్ పాలిక్యాబ్ మాక్సిమా ప్లస్ కోసం తమ సరికొత్త టీవీసీని విడుదల చేసినట్టు ప్రకటించింది. ఈ ప్రచారం ద్వారా, పాలిక్యాబ్ ఆవిష్కరణ, కస్టమర్ భద్రత పట్ల తమ అంకితభావాన్ని పునరుద్ఘాటిస్తుంది. ఈ టీవీసీ కలల ఇంటికి సరైన వైరింగ్‌ను ఎంచుకోవడం యొక్క ప్రాముఖ్య తను నొక్కిచెప్పడానికి ఆధునిక భద్రతా చర్యలతో సాంప్రదాయ ఆచారాలను మిళితం చేస్తుంది.

## కోన భాస్కర్ రావుకి ఘన నివాళి



**జి.కొండూరు మేజర్ న్యూస్ :** మండలంలోని మునగపాడు గ్రామంలో ఈరోజు కోన కోట య్య చిన్న కుమారుడు కోన భాస్కరరావు మృతి చెందడం జరిగింది. ఈ వార్త తెలియ గానే వెంటనే స్పందించిన మైలవరం నియోజకవర్గ జనసేన రెబల్ ఎమ్మెల్యే అభ్యర్థి. పులిపాక ప్రకాష్ బాబు. కోన భాస్కరరావు భౌతిక గాయాన్ని సందర్శించి ఘనమైన నివాళు లర్పించారు. ఈ కార్యక్రమంలో జనసైనికులు గ్రామస్తులు పాల్గొన్నారు.

## నేడు విద్యుత్ సరఫరా నిలిపివేత



**గన్నవరం, మార్చి 9, మేజర్ న్యూస్ :** విద్యు త్ లైన్లు మరమ్మతు నిమిత్తం గన్నవరం సెక్షన్ పరిధిలో 33/11కేవీ గన్నవరం సబ్ స్టేషన్ మెయిం టినెన్స్ వర్క్ నిమిత్తం సరఫరా నిలిపివేయబ డును. ఈ రోజు ఉద యం 8 గంటల నుంచి 11:00 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపి వేస్తున్నట్లు ఏపీ సి పి డి సి ఎల్ గుండల కార్యనిర్వాహక ఇంజనీర్ పి.హరి బాబు ఒక ప్రకటనలో తెలిపారు. విద్యుత్ ఉండని ప్రాంతాలు గన్నవరం మొత్తం ఏరియా, మర్లపాలెం, చిన్న అవుటపల్లి, దావాజీగూడెం, అల్లాపురం, రాజీవ్ కాలనీ, ఎస్ టి బి ఎల్ కాలనీ, దుర్గాపురం, ఎయిర్పోర్ట్ సిటీ, బీబీ గూడెం, గొల్లనపల్లి, గోపవరపు గూడెం స్లేట్ స్కూల్, చిక్కవరం ఇండస్ట్రీస్, ప్రాంతాలలో సరఫరా నిలిపి వేయబడును కావున గృహ వినియోగదారులు, వ్యాపార వినియోగదారులు, వ్యవసాయ వినియోగదారులు, పరిశ్రమల వినియోగదారులు అందరూ సహకరించగలరని వారు కోరారు.





## వైఎస్సార్ చేయూత నాలుగో విడత పంపిణీ

**కంచికచర్ల మార్చి 9 మేజర్ న్యూస్ :** మహిళల సమగ్రాభివృద్ధికి, సాధికార తకు, మహిళల సుస్థిర జీవనోపాధికి వైఎస్ఆర్ చేయూత ఎంతగానో తోడ్పడు తుందని ఎమ్మెల్సీ డాక్టర్ మొండితోక అరుణ్ కుమార్ పేర్కొన్నారు. స్థానిక ఓసి క్లబ్లో శనివారం వైయస్సార్ చేయూత నాలుగో విడత పంపిణీ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్సీ హాజరయ్యారు. ఈ సంద ర్భంగా అరుణ్ కుమార్ మాట్లాడుతూ 45 ఏళ్ల వయసు నుండి 60 ఏళ్ల లోపు వయసుగల మహిళలకు ప్రతి ఏటా 18,750 రూపాయలు చొప్పున నాలుగు విడతల్లో ప్రతి మహిళకు 75 వేల ఆర్థిక సహకారం అందజేయడం జరిగిందన్నారు. ఈ సంక్షేమ పథకాల సహాయంతో మహిళలు ఆర్థికంగా నిలదొక్కుకునేందుకు ఉప రిస్తుందన్నారు.మండలంలో 3949 మంది అక్క చెల్లెమ్మలకు వైఎస్ఆర్ చేయూత ద్వారా 7.40 కోట్ల లబ్ది చేకూరిందన్నారు. అలాగే జగనన్న కాలనీ లేఔట్ లోని స్థలాలకు రిజిస్ట్రేషన్ చేసిన పట్టాలను ఎమ్మెల్సీ అరుణ్ పంపిణీ చేశారు. చరిత్రలోనే తొలిసారి పేదలకు ఇంటి స్థలాల రిజిస్ట్రేషన్ పత్రాలను అందజేయడం జరిగిందన్నారు. స్థలాలపై లబ్ధిదారులకు సర్వహక్కులు కల్పిస్తూ పత్రాలు జారీ అయ్యా అన్నారు. రిజిస్ట్రేషన్ చేసి ఇవ్వ డం వలన లబ్ధిదారులు భవిష్యత్తు లో అవసరాలకు తాకట్టు పెట్టుకోవడానికి, అమ్ము కోవడానికి అవకాశం ఏర్పడుతుందన్నారు. రిజిస్ట్రేషన్ పట్టాలు ఇవ్వడం వల్ల అక్క చెల్లెమ్మలకు ఆస్తి మీద పూర్తి హక్కు ఉంటుందన్నారు. రిజిస్ట్రేషన్ భవిష్యత్తులో ఎవరు రద్దు చేసే అవకాశం లేదని తెలిపారు. దేశ చరిత్రలోనే 31 లక్షల మంది పేదలకు ఇళ్ల పట్టాలు ఇచ్చిన ఘనత ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌కి దక్కుతుందని అరుణ్ ఉద్ఘాటించారు. మండల పరిధిలో 4039 మంది లబ్ధిదారులకు సంపూర్ణ హక్కులతో రిజిస్ట్రేషన్ ఇళ్ల పట్టాలు అందజేసేందుకు సిద్ధంగా ఉన్నాయని అన్నారు.ఈ కార్యక్రమంలో స్థానిక, మండల ప్రజా ప్రతినిధులు,నాయకులు, డ్వాక్రా మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## చిన్నారులకు కూచిపూడి నృత్య పోటీలు



**గుడివాడ, మేజర్ న్యూస్:** మహాశివ రాత్రి వేడుకలను పురస్కరించుకుని బం టుమిల్లి రోడ్డులోని శ్రీ వీరాంజనేయ స్వా మి దేవస్థానంలో శ్రీ అరుణాచలేశ్వర నాట్య నిలయం 3వ వార్షికోత్సవం సం దర్భంగా 25మంది బాలబాలికలు కూచిపూడి నృత్య ప్రదర్శన చేశారు. ఈ సం దర్భంగా పోటీలో గెలుపొందిన విద్యార్థులకు బ్రహ్మకుమారి, రాజయోగ మెడి టేషన్ ట్రైనీ ఉపాధ్యాయురాలు శైలజ, న్యాయవాది విజయభాస్కర్ లు బహుమతులు అందజేశారు.

## ఇళ్ల పట్టాలను పంపిణీ చేసిన ఎమ్మెల్సీ అరుణ్ కుమార్



**నందిగామ, మార్చి 9, మేజర్ న్యూస్:** పెద్దాపురం గ్రామంలో వైయస్ఆర్ చేయూత నాలుగో విడత పంపిణీ కార్యక్రమంలో ఎమ్మెల్సీ డాక్టర్ మొండితోక అరుణ్ కుమార్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ మాట్లాడుతూ వీరుల పాడు మండల పరిధిలో 2933 మంది అక్క చెల్లెమ్మలకు రూ.5.49 కోట్లు బ్యాంకు ఖాతాల్లో జమ.. 45 – 60 ఏళ్ల వయసున్న మహిళలకు సీఎం జగన న్న అందించే ఆర్థిక సాయం వై.యస్.ఆర్.చేయూత ఇస్తున్నాము.మండల పరి ధిలో 2019 మంది అక్కచెల్లెళ్లకు రిజిస్ట్రేషన్ చేసిన ఇళ్ల పట్టాల పంపిణీ కార్య క్రమాన్ని ప్రారంభించి లబ్ధిదారులకు రిజిస్ట్రేషన్ పత్రాలను అందజేశాము.ప్రతి అక్కచెల్లెమ్మ సొంత కాళ్లపై నిలబడేలా క్రమం తప్పకుండా చేయూత సాయం తో పాటు బ్యాంకు రుణాలు ఇప్పిస్తూ అమూల్, ఐటీసీ, పీ అండ్ జీ, రిలయ న్స్, హిందుస్తాన్ లీవర్ తదితర కంపెనీలతో అనుసంధానించి తోడ్పాటునిస్తు న్నాం. మహిళా పక్షపాత ప్రభుత్వంగా నా అక్కచెల్లెమ్మలు సంతోషంగా ఉండా లని, సొంతిల్లు లేని పేదింటి అక్క చెల్లెమ్మల పేరిట జగనన్న ప్రభుత్వంలో ఏకంగా 31 లక్షల ఇళ్ల స్థలాలు ఉచితంగా అందచేశాం. అందులో 22 లక్షల ఇళ్లు నిర్మిస్తున్న ప్రభుత్వం కూడా మనదే. ఇది దేశ చరిత్రలో ఎప్పుడూ జరగని విశేషం. చంద్రబాబు ప్రభుత్వంలో కనీసం ఒక్కరికైనా ఒక్క సెంటు స్థలం అయినా ఇచ్చారా అని ప్రశ్నించారు.చంద్రబాబు పాలనకు మన పాలనకు వ్య త్యాసం కళ్లకు కట్టినట్లు తెలియాలంటే గత పదేళ్లగా మీ బ్యాంకు స్టేట్ మెంట్లను తీసుకుని ఒక్కసారి పరిశీలిస్తే అర్థమవుతుందన్నారు.

## దళితుల పిలుపు - తంగిరాల సౌమ్య గెలుపు



**నందిగామ, మార్చి 9, మేజర్ న్యూస్:** నియోజకవర్గ టిడిపి ఎస్సీ సెల్ ఆధ్వర్యంలో దళితుల పిలుపు తంగిరాల సౌమ్య గెలుపు కార్యక్రమం కొత్త బెలకొండ వారి పాలెం గ్రామంలో నిర్వహించారు. దళితుల మీద జరుగుతున్న దాడులు దళితులకు జరుగుతున్న అన్యాయాలు ప్రజలకి అర్థమయ్యే విధంగా కరపత్రాలు అందజేసి వివరించారు.దళిత మహిళ దళిత ఇంటి ఆడపడుచు తంగిరాల సౌమ్య కి ఈసారి ఎట్టి పరిస్థితుల్లో మేమందరము అండగా ఉంటామని కొత్త బెల్లంకొండ వారి పాలెం గ్రామంలో ఉన్న దళిత ప్రజలు దళిత, మహిళలు ఘంటా పదంగా తెలుపుతున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్సీ అధ్యక్షులు వర్మ,,నియోజకవర్గం ఎస్సీ సెల్ అధ్యక్షులు మార్నపూడి వర కుమార్, సీనియర్ నాయకులు మాతంగి ఏసుబాబు, లోకల్ దళిత నాయకులు పాల్గొన్నారు.

# నిరంతర సేవకుడు ఎమ్మెల్యే గద్దె రామ్మోహన్




### అన్ని వర్గాల ప్రజలు ఆశీర్వాదాలు గద్దెకే

### టీఎన్టీయూసీ ప్రధాన కార్యదర్శి మొకర ఆదిబాబు

**కృష్ణలంక, మేజర్ న్యూస్ :** 17వ డివిజన్ రాణిగారితోట తెలుగుదేశం పార్టీ ఆఫీసులో శనివారం టీఎన్టీయూసీ తూర్పు నియోజకవర్గం కమిటీ సమావేశం జరిగింది. ముఖ్యఅతిథి రాష్ట్ర టీఎన్టీయూసీ ప్రధాన కార్యదర్శి మొకర ఆదిబాబు మాట్లాడుతూ తూర్పు నియోజకవర్గం అన్ని ప్రాంతాల బడుగు బలహీన వర్గాలకు పార్టీలకతీతంగా నిరంతరం సేవా దృక్పథంతో తోడుగా నిలిచే శాసనసభ్యులు గద్దె రామమోహన్ కి, కార్మికులు, అన్ని వర్గాల ప్రజలు ఎప్పుడు ఆశీర్వదిస్తారన్నారు. 2024 ఎన్నికల్లో తెలుగుదేశం- జనసేన పార్టీలు బలపరిచిన అభ్యర్థి గద్దె రామమోహన్‌ని అత్యధిక మెజారిటీతో శాసనసభ్యులుగా గెలిపిస్తారన్నారు. టీఎన్టీయూసీ తూర్పు నియోజకవర్గం నూతన అధ్యక్షులు రాయవరపు అశోక్ మాట్లాడుతూ గద్దె రామమోహన్ తనను తూర్పు నియోజకవర్గం టీఎన్టీయూసీ అధ్యక్షులుగా ఎన్నిక చేసినందుకు ధన్యవాదాలు కృతజ్ఞతలు తెలుపుకుంటున్నానన్నారు. తూర్పు నియోజకవర్గంలో 2024 ఎన్నికలు తెలుగుదేశం జనసేన పార్టీలు బలపరిచిన అభ్యర్థి గద్దె రామ మోహన్ అత్యధిక ఓట్లు మెజార్టీతో గద్దె రామమోహన్ ని శాసనసభ్యులుగా గెలిపించుకోవడం మా బాధ్యతగా పని చేస్తామని ఈ సందర్భంగా అన్నారు. టీఎన్టీయూసీ తూర్పు నియోజకవర్గం అధ్యక్షులుగా ఈ పదవికి అర్హత ఉందని గుర్తించి తనకు ఇచ్చినందుకు రాష్ట్ర టీఎన్టీయూసీ అధ్యక్షులు గొట్టుముక్కల రఘురామరాజుకి, జిల్లా అధ్యక్షులు సుంకర విష్ణు కుమార్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శులు రెంటపల్లి శ్యామ్, మొకర ఆదిబాబు, రాష్ట్ర నాయకులకు జిల్లా నాయకులకు తూర్పు నియోజకవర్గం నా తోటి కార్మికులందరికీ ధన్యవాదాలు కృతజ్ఞతలు తెలుపుకుంటున్నానన్నారు. ఈ కార్యక్రమంలో టీఎన్టీయూసీ తూర్పు నియోజకవర్గం ఉపాధ్యక్షులు లింగంగుట్ల బాలచంద్ర(బాలు), రమేష్ నాయుడు, కలగంటి కిషోర్ ఆర్గనైజింగ్ సెక్రెటరీ, సనికినేటి ఆదామ్ కార్యదర్శి పూరిమెట్ల దుర్గారావు, కార్యాలయ కార్యదర్శి శ్రీను, బస్టాండ్ ప్రీపెయిడ్ ఆటో స్టాండ్ అధ్యక్షులు మాల్యాద్రి, కాళ్ళు సీతన్న తదితరులు పాల్గొన్నారు.

# 13న ఎల్ఐసీమెగా బిజినెస్ డేను జయప్రదం చేయండి




**మచిలీపట్నం, మేజర్‌న్యూస్ :** ఎల్ఐసిలో నూతన వ్యాపార అభివృద్ధికి ప్రోత్సాహాన్ని అందించడంలో భాగంగా, "మై ఎల్ఐసి - మై ప్రైడ్" అనే నినాదంతో ఆల్ ఇండియా ఇన్సూరెన్స్ ఎంప్లాయిస్ అసోసియేషన్ (ఏఐఐ ఇఎ) మార్చి 13వ తేదీన 'మెగా బిజినెస్ డే' ను పాటించాలని దేశవ్యాప్తంగా పిలుపునివ్వడం జరిగిందని ఐసిఇయు ప్రధాన కార్యదర్శి జి. కిషోర్ కుమార్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా జి.కిషోర్ మాట్లాడుతూ ఏజెంట్ మిత్రులకు ఫోన్స్ చేసి నూతన వ్యాపారాన్ని సేకరించేలా ప్రోత్సహించడం, ఏజెంట్స్‌తో మీటింగ్స్ నిర్వహించడం, ఉద్యోగులు, వారి కుటుంబ సభ్యులను నూతన పాలసీలు తీసుకునేలా సంప్రదించడం, గోడపత్రిక ఆవిష్కరణ, కరపత్రాల పంపిణీ వంటి ప్రచార కార్యక్రమాలను దేశ వ్యాప్తంగా నిర్వహించడం జరుగుతోందని వివరించారు. ఎల్ఐసి ఇటీవల నూతనంగా ప్రవేశపెట్టిన ధనవృద్ధి, జీవన్ ఉత్సవ్, జీవన్ కిరణ్, అమృత్ బాల్, ఇండెక్స్ ప్లస్ వంటి నూతన పథకాలను గురించి ప్రజానీకంలో విస్తృతంగా ప్రచారం చేపట్టడం జరుగుతోందని, ప్రజల పొదుపును సురక్షితమైన నమ్మకమైన ప్రభుత్వరంగ ఎల్ఐసి పథకాలలో పెట్టుబడిగా ఉంచాలని ప్రజలకు విజ్ఞప్తి చేయడమైనదన్నారు. ఎల్ఐసి నూతనంగా ప్రవేశపెట్టిన పథకాలు అన్ని వర్గాల ప్రజానీకానికి అందుబాటులో ఆకర్షణీయంగా ఉండడం వలన ఇప్పటికే వీటికి మంచి ప్రజాదరణ లభిస్తోందని ఈ నేపథ్యంలో మెగా బిజినెస్‌డేకు అపూర్వ స్పందన లభిస్తుందనే ఆశాభావాన్ని వ్యక్తపరిచారు. ఎల్ఐసి సౌత్ సెంట్రల్ జోన్‌లో ఒక్కరోజులోనే లక్ష పాలసీలు చేయాలనే లక్ష్యంతో ముందుకు వెళుతున్నామని, మచిలీపట్నం డివిజన్‌గా 5000 పాలసీలను మార్చి 13వ తేదీ ఒక్కరోజులోనే సేకరించడానికి జరుగుతున్న ఈ ప్రయత్నానికి పాలసీదారులు, ఏజెంట్ మిత్రులు, ప్రజానీకం సహకారాన్ని అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జె. సుధాకర్, జి. కిషోర్ కుమార్, టి. చంద్రపాల్, ఎల్. రాజశేఖర్, బి. శ్రీనివాస్, ఎస్.వి. రత్నారావు, ఎ. శ్రీనివాస రావు, బిహెచ్. మాధుర్, వై. స్వామినాథ్, పి. నాగయ్య తదితరులు పాల్గొన్నారు.

# నిరుపేదలకు మంచి చేయడమే జగన్ లక్ష్యం



**అవనిగడ్డ మేజర్ న్యూస్ :** రాష్ట్రంలోని నిరుపేదలకు మంచి చేయడమే జగన్‌మోహన్‌రెడ్డి లక్ష్యం అని కృష్ణా, గుంటూరు జిల్లాల రైతు విభాగ జోనల్ ఇన్‌చార్జ్ కడవకొల్లు నరసింహారావు అన్నారు. నవరత్నాలు కార్యక్రమంలో భాగంగా మండలంలోని నివేశన స్థలాలు ఇచ్చిన లబ్ధిదారులకు శనివారం సంపూర్ణ హక్కులతో గల రిజిస్ట్రేషన్ పట్టాలను లబ్ధిదారులకు అందచేశారు. డిప్యూటీ తహశీల్దార్ కేశవి అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో మండలంలో మొత్తం 1505 మందికి 27 ఎకరాల 89 సెంట్ల భూమిని 7.84 లక్షల వ్యయంతో లబ్ధిదారులకు అందచేయగా 1332 మంది లబ్ధిదారులకు రిజిస్ట్రేషన్ పూర్తి చేసి మండలంలోని పది గ్రామాల్లోని లబ్ధిదారులకు 1175 మందికి పట్టాలను పంపిణీ చేశారు. మండలంలోని అశ్వరావుపాలెం గ్రామంలో 52 మందికి గానూ 42 మందికి, అవనిగడ్డ 928 మందికి గానూ 739, పాత ఎడ్లంక 62 మందికి గానూ 46 మందికి, మోదుమూడిలో 174 మందికి గానూ 122 మందికి, పులిగడ్డ 181 కి గానూ 166 మందికి, దక్షిణ చిరువోల్లంకలో 22 మందికి గానూ 7 మందికి, వేకనూరు 87 మంది లబ్ధిదారులకు గానూ 53 మందికి రిజిస్ట్రేషన్ పట్టాలను అందచేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న కడకొల్లు నరసింహారావు పట్టాలు పంపిణీ చేసి మాట్లాడుతూ నవరత్నాల్లో భాగంగా రాష్ట్ర వ్యాప్తంగా నిరుపేదలకు 30 లక్షల మందికి నివేశన స్థలాలు అందచేయడం జరిగిందని ఇంత వరకు దేశంలో ఏ రాష్ట్రంలో కూడా అమలు చేయని విధంగా జగన్‌మోహన్‌రెడ్డి చరిత్ర సృష్టించారన్నారు. నిరుపేదలకు సంక్షేమ పథకాలు అందించడానికి అహర్నిశలు పనిచేస్తున్నారని కరోనా సమయంలో సైతం సంక్షేమ పథకాలు అందించి చరిత్ర సృష్టించారన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రిగా జగన్‌మోహన్‌రెడ్డి ప్రమాణస్వీకారం చేసిన మొదలు రైతులు, పేదల సంక్షేమమే తన ధ్యేయంగా పాలన కొనసాగిస్తున్నారని, నేడు గ్రామాల్లో సైతం రైతు భరోసా, వెల్‌నెస్, సచివాలయాలు ఏర్పాటు చేయడంతో పట్టణాలను తలపించేలా గ్రామీణ ప్రాంతాలు అభివృద్ధి చెందాయని, విద్యపై ప్రత్యేక దృష్టి పెట్టి చదువు ద్వారానే అభివృద్ధి సాధ్యం అని ప్రతి ఒక్కరికి ఉన్నతమైన విద్యను అందిస్తున్నారన్నారు. శాసనసభ్యులు సింహాద్రి రమేష్‌బాబు దేశ వ్యాప్తంగా కరోనాకు ప్రజలు ఇబ్బందులు పడుతుంటే కరోనాలో నియోజకవర్గంలో ఇబ్బందులు పడుతున్న ప్రజలను పలకరింపుల ద్వారా వారికి ధైర్యం చెప్పి అవసరం అయిన వారికి మందులు ఇప్పించడం తదితర కార్యక్రమాలను ఎం.ఎల్.ఎ నిర్వహించారన్నారు. 2019 ఎన్నికల్లో ఇచ్చిన ప్రతి ఒక్క హామీని జగన్‌మోహన్‌రెడ్డి అమలచేశారని, ఇటువంటి ముఖ్యమంత్రి మరో 25 సంవత్సరాల పాటు రాష్ట్రాన్ని పాలించే విధంగా ప్రజలంతా మద్దతు పలకాలన్నారు. రానున్న ఎన్నికల్లో అవనిగడ్డ అసెంబ్లీ శాసనసభ్యునిగా సింహాద్రి రమేష్‌బాబుకు రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డికి ప్రతి ఒక్కరూ మద్దతు తెలిపి అఖండ మెజారిటీతో విజయం సాధించేలా చేయాలన్నారు. సింహాద్రి తనయుడు, యువనాయకుడు వికాస్ మాట్లాడుతూ జగన్‌మోహన్‌రెడ్డి చెప్పినట్లుగా ప్రతి ఒక్కరికి మంచి జరిగితేనే ఆశీర్వదించాలని కోరుతూ గడిచిన 5 సంవత్సరాల్లో జరిగిన అభివృద్ధి, అందుతున్న సంక్షేమ పథకాలను వివరించారు. ఈ కార్యక్రమంలో ఎం.పి.డి.ఓ ఎం మరియాదేవి, ఎం.పి.పి తుంగల సుమతీ, జడ్.పి.టి.సి చింతలపూడి లక్ష్మీ నారాయణ, వైస్.ఎం.పి.పి పులిగడ్డ పిచ్చేశ్వరరావు, సర్పంచ్ గొరుముచ్చు ఉమా, ఎం.పి.టి.సిలు దిడ్ల కిరణ్, తోట గణేష్, పలువురు పాల్గొన్నారు.

## వెల్వడంలో దద్దరిల్లేలా మహాశివరాత్రి ఉత్సవాలు



### వేలాదిగా భక్తుల మధ్య మహాశివరాత్రి ఉత్సవాలు

**జి.కొండూరు మేజర్ న్యూస్ :** మైలవరం నియోజకవర్గం వెల్వడంలో ఉత్సాహంగా పాల్గొన్న మైలవరం వైఎస్ఆర్‌సిపి ఇన్చార్జ్ సర్నాల తిరుపతి రావు నియోజకవర్గ వైఎస్ఆర్‌సిపి పార్టీ పరిశీలకులు అప్పిడి కిరణ్ కుమార్ రెడ్డి, జయప్రకాష్ రెడ్డి వైసీపీ నాయకులు తోట తిరుపతిరావు వంద సంవత్సరాల తర్వాత ఆలయం రోడ్లు డెవలప్ అయ్యాయి. భక్తులు రద్దీగా పెరగడంతో ఆలయ ప్రాంగణంలో దద్దరిల్లేలా ఉత్సవాలు భక్తిశ్రద్ధలతో పూజల అందుకుంటున్న శివాలయం కోరుకున్న కోరికలు తీర్చే ఆలయం అంత చిక్కని రహస్యం ఎందరో పూజలు చేసిన శివాలయం కొండపై ప్రసిద్దిగాంచిన శివాలయం 100 సంవత్సరాల పైన పూజలు అందుకుంటూ కథల రూపంలో చెప్పుకుంటున్న ఆలయం శ్రీ బాల కోటేశ్వర స్వామి ఆలయం భక్తులు పోటెత్తారు వెల్వడం గ్రామస్థుల ఇలవేల్పు బాల కోటేశ్వరస్వామి కావడంతో ప్రతి ఇంటిని విద్యుత్ కాంతుల అలంకరణలతో సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దారు. మూడు రోజులు పాటు సాగె ఈ తిరున్నాళ్ల లో భాగంగా శివ కళ్యాణం ఊరేగింపులో పోటెత్తిన భక్తులు రథోత్సవం జరుపనున్నట్లు ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. భక్తులకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో ప్రత్యేక పికెట్ ఏర్పాటు చేసారు.

## 21 మందికి నిత్యవసర వస్తువులు పంపిణీ



**జి.కొండూరు మేజర్ న్యూస్ :** మైలవరం ఆర్య వైశ్య సంఘం ఆధ్వర్యంలో రామాలయంలో శనివారం ఆర్యవైశ్య సంఘం లోని నిరుపేదలైన వారికి 21 మందికి నిత్యవసర వస్తువులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం అధ్యక్ష కార్యదర్శులు బయ్యన శ్రీనివాసరావు కాజా మహేష్ సంఘం పెద్దలు గాంధీ జూలకంటి ప్రసాద్ చారు గు ద్ల ప్రసాద్ కన్నయ్య సూరి బాబు కృష్ణమూర్తి జూలూరు ఉమా తదితరులు పాల్గొన్నారు.

## అంగన్వాడి కేంద్రాలలో తల్లులకు ఆరోగ్య పరీక్షలు



**నందిగామ, మార్చి 9, మేజర్ న్యూస్ :** ఐసిడి ఎస్ పరిధిలోని అంగన్వాడీ కేంద్రాల్లో శనివారం సిడిపిఓ భాగ్య రేణుక పర్యవేక్షణలో పోషణ పట్వాడి కార్యక్రమం నిర్వహించారు. సూపర్వైజర్లు కరుణ ఆధ్వర్యంలో ఏఎన్ఎం లు, ఆశా వర్కర్లు, ఆరోగ్య సిబ్బంది అంగన్వాడీ కేంద్రాలలో గర్భవతులు బాలింతలు, బీపీ, పలు రకాల రక్త పరీక్షలు చేశారు.చిన్నారులకు ఆరోగ్య సమస్యలపై పరీక్షలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్లు ఆయాలు పాల్గొన్నారు.

## మదర్ సర్వీసు సొసైటి చలివేంద్రం ప్రారంభం



**రెడ్డిగూడెం, మేజర్‌న్యూస్ :** అంతర్జాతీయ మహిళా దినోత్సవం పురస్కరించుకొని శనివారం రెడ్డిగూడెం ప్రధాన సెంటర్‌లో మదర్ సర్వీస్ సొసైటి స్వచ్ఛంద సేవ సంస్థ అధ్యక్షులు, ఎన్జీవోస్ అసోసియేషన్ జాతీయ సంయుక్త కార్యదర్శి, సేవరత్న నేషనల్ అవార్డు గ్రహీత మల్లాది ప్రసాదరావు ఆధ్వర్యంలో రెండవ సంవత్సరం ఏర్పాటు చేసిన చలివేంద్రం శిబిరాన్ని ప్రముఖ స్వచ్ఛంద సేవకులు హ్యూమన్ రైట్స్ ఫౌండేషన్ ఫౌండర్ బి. దాసు చేతుల మీదుగా రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. అనంతరం మజ్జిగ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎటువంటి లాభాపేక్ష లేకుండా స్వచ్ఛంద సేవ చేస్తున్న మదర్ సర్వీస్ సొసైటి స్వచ్ఛంద సేవ సంస్థ చేస్తున్న సేవలు అభినందనీయ మన్నారు. వేసవికాలంలో బాటసారులకు, ప్రజల దప్పికను తీర్చేందుకు దాతల సహకారంతో ఉచిత మంచినీటి చలివేంద్ర ఏర్పాటు చేసిన మల్లాది ప్రసాదరావును అభినందించారు. ఈ కార్యక్రమంలో సంస్థ ఉపాధ్యక్షులు విద్యాధరరావు, మహేష్, రవికుమార్, గ్రామ పెద్దలు చాట్ల వెంకటరత్నం, చిట్టిబాబు, వెంకటేశ్వరరావు, పి ఆంథోని ఆటో యూనియన్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# గుంటూరు తూర్పులో జనసేన జెండా ఎగరేద్దాం



గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో : ఉమ్మడి గుంటూరు జిల్లాలోనే క్షేత్రస్థాయిలో జనసేన అత్యంత బలంగా ఉన్న నియోజకవర్గం గుంటూరు తూర్పు నియోజకవర్గమని నగర జనసేన పార్టీ అధ్యక్షుడు, తూర్పు నియోజకవర్గ సమన్వయ కర్త నేరేళ్ళ సురేష్ అన్నారు. తూర్పు నియోజకవర్గంలో జనసేన విజయబావుటా ఎగరేసేందుకు జనసైనికులు, వీర మహిళలు సిద్ధంగా ఉన్నట్లు ఆయన పేర్కొన్నారు. జనసేన, టీడీపీ నగర, డివిజన్ నాయకులతో విడతల వారీగా ఆయన ప్రత్యేక సమావేశాలు నిర్వహించారు. ఈ సందర్భంగా నేరేళ్ళ సురేష్ మాట్లాడుతూ జనంలోకి జనసేన, సమ స్యలపై జనసేన సమరభేరీ కార్యక్రమాలతో ప్రజలకు అత్యంత చేరువ య్యామని తెలిపారు. ఇంటింటికి జనసేన, ప్రతీ హృదయంలో జనసేన వినూత్న కార్యక్రమాలతో జనసేన ప్రజల గుండెల్లో ప్రత్యేక స్థానం సంపాదించుకోవటం సంతోషకరమన్నారు. నగర, డివిజన్ కమిటీలతో పాటూ బూతు కమిటీలతో క్షేత్రస్థాయిలో బలంగా ఉన్న తూర్పు నియోజకవర్గంలో జనసేన , టీడీపీ ఉమ్మడి అభ్యర్థి గెలుపు నల్లేరు మీద నడక అన్నారు. తూర్పు నియోజకవర్గ గెలుపుని పవన్ కల్యాణ్‌కు, చంద్రబాబుకు బహుమతిగా ఇచ్చేందుకు ప్రతీ ఒక్కరూ సిద్ధంగా ఉన్నారన్నారు. వైసీపీ రాక్షస పాలన నుంచి రాష్ట్రాన్ని కాపాడటానికి, భావితరాల వారి భవిష్యత్ ను దృష్టిలో పెట్టుకొని పవన్ కల్యాణ్, చంద్రబాబు నాయుడులు పొత్తులో ముందుకు సాగుతున్నారని విశదీకరించారు. ఈ పొత్తుని విడదీయాలని వైసీపీ చేసే విషప్రచారాన్ని , కుట్రలను జనసేన టీడీపీ శ్రేణులు బలంగా తిప్పికొట్టాలని కోరారు. పొత్తు ధర్మాన్ని పాటిస్తూ పార్టీ శ్రేణులు కిందిస్థాయి నుంచి కలిసిమెలిసి ముందుకు సాగాలని నేరేళ్ళ సురేష్ కోరారు. సమావేశంలో జిల్లా అధికార ప్రతినిధి ఆళ్ళ హరి, నగర ఉపాధ్యక్షుడు చింతా రేణుకారాజు, పులిగడ్డ గోపి, రాతంశెట్టి జగన్, యజ్జు రాజేష్ ఖన్నా , సయ్యద్ షర్ఫుద్దీన్, గడ్డం రోశయ్య, టీడీపీ నేతలు నాగలపాటి శ్రీనివాస్, సోమ బాలయ్య, వాణి చౌదరి, సూరం లక్ష్మీ, నందూరి స్వామి, పులిగడ్డ నాగేశ్వరరావు, తేజ, బాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# గుండె తరుక్కు పోతోంది

గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో : ప్రజా సమస్యలు వింటుంటే గుండె తరుక్కుపోతుంది. 40ఏళ్లుగా నివసిస్తున్నా , ఆ ఇళ్లకు పట్టాలు లేవు. ఆ ఎమ్మెల్యే ఏమో గంజాయి అమ్ముకోవడమే తప్ప ప్రజా సంక్షేమం పట్టదు.' అని టీడీపీ నాయకులు డా. పెమ్మసాని చంద్రశేఖర్ మాట్లాడారు. గుంటూరు తూర్పు నియోజకవర్గ పరిధిలోని 12,13,14 డివిజన్ల పరిధిలో గల లాల్ తలాఫ్ మసీద్, బారాయిమాం పంజా, సంగటి గుంట, మంత్రి వారి వీధి, ఎల్.ఆర్ కాలనీ తదితర ప్రాంతాల్లో స్థానిక నియోజకవర్గ ఇన్చార్జ్ మసీద్ తో కలిసి కాలినడకన ఆయన పర్యటించారు. కార్యక్రమంలో భాగంగా పెమ్మసాని మాట్లాడుతూ పదేళ్ల ఎమ్మెల్యేగా ఉన్న ముస్తఫా ప్రజలకు ఏం చేశారని ఈ సందర్భంగా ప్రశ్నించారు. నాయకుల నుంచి ప్రజలేమి మణులు, మాణిక్యాలు కోరుకోరని, శుద్ధి చేసిన నీళ్లు, సజావుగా సాగే డ్రైనేజీ సరఫరా, వీధి దీపాలు వంటివి మాత్రమే కోరుకుంటారన్నారు. క్రమ ప్రభుత్వం వచ్చిన రెండేళ్లలో ఆ సమస్యలను పరిష్కరించే విధంగా అడుగులు వేస్తామని తెలిపారు. కరెంటు చార్జీలు ఎక్కువ ఉన్నాయని, ద్విచక్ర వాహనాలు ఉన్నాయని సాకులు వెతుక్కుంటూన్న ఈ ప్రభుత్వం తమకు సంక్షేమ పథకాలను అందకుండా చేస్తుందని ప్రజలు మావద్ద చెబుతూ వాపోయారని తెలిపారు. ఆ సమస్యకు పరిష్కారంగా చంద్రబాబు ప్రకటించిన సూపర్ సిక్స్‌ను ప్రజల్లోకి తీసుకువెళుతూ భవిష్యత్తుపై భరోసాను తాము అందిస్తున్నామని డాక్టర్



పెమ్మసాని స్పష్టం చేశారు. అనంతరం నియోజకవర్గ ఇన్చార్జ్ నసీర్ మాట్లాడుతూ పదేళ్లుగా ఎమ్మెల్యే అయిన ముస్తఫా ఏం పీకుతున్నారని, అడుగడుగునా అవస్థలు కష్టాలతో ప్రజలు ఇబ్బంది పడుతున్న పట్టించుకోవడంలేదని అన్నారు. వీధుల్లో ఎక్కడ చూసినా మురుగు నిలబడిపోయిన కాలువలు దుర్గంతం వెదజల్లుతున్న సందులతో రోడ్లు దుర్భరంగా ఉన్నాయన్నారు. ఎప్పుడు ఎన్నికలు వచ్చినా ప్రజలు ఈ జగన్ ప్రభుత్వానికి బుద్ధి చెప్పేందుకు సిద్ధంగా ఉన్నారని చెప్పారు. ప్రజా శంఖారావంలో భాగంగా మున్సిపల్ కాంప్లెక్స్ అద్దెదారులు, రెడీమేడ్ షాప్స్ హోటల్స్ మెడికల్ షాప్ ఇనుము స్టీల్ కార్మికులు ప్రజలను పెమ్మసాని ఆప్యాయంగా పలకరిస్తూ ముందుకు సాగారు. ప్రతి ఇంటి వద్ద ఆగుతూ వారి వారి సమస్యలను అడిగారు. జగన్ ప్రభుత్వం నుంచి ఎదురవుతున్న సమస్యలను ప్రజల మాటల ద్వారా వివరాలు తెలుసుకున్నారు. ప్రజా శంఖారావంలో భాగంగా వన్ టౌన్ ముస్లిం మేజిస్ట్రేట్ ఎండి ముస్తీ జావేద్ ను పెమ్మసాని కలుసుకొని, కాసేపు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు జాగర్లమూడి శ్రీనివాస్, నగర అధ్యక్షుడు దేగల ప్రభాకర్, డివిజన్ అధ్యక్షులు సయ్యద్ ముజీబ్, ఆరో డివిజన్ కార్పొరేటర్ పోతురాజు సమత, వన్ టౌన్ టీడీపీ మహిళా అధ్యక్షురాలు వజ్జా శ్రీలక్ష్మి, రాష్ట్ర అంగన్వాడీ టీడీపీ అధ్యక్షురాలు వాణీ చౌదరి తదితరులు పాల్గొన్నారు. ప్రభుత్వ బాధితులు. 75 ఏళ్లు దాటిన పెన్షన్ ఇవ్వని ప్రభుత్వం - తమ తాతకు 75 ఏళ్లు దాటినా నేటికీ ఈ ప్రభుత్వం పెన్షన్ ఇవ్వలేదు. కారణం ఏంటని అడిగితే అధికారులు నోరెత్తడం లేదు. ఎన్ని సార్లు అడిగినా ఇదే జరుగుతుంది. ఏ ఒక్కరూ సాయం చేయడం లేదు. - జలాలుద్దీన్ కుటుంబీకురాలు అన్ని ఇళ్లకూ కలిపి ఒకటే ఇంటి పన్ను స్థానిక చిన్న బజార్ లోని సుమారు 10-15 ఇళ్లకు కలిపి ఒకటే ఇంటి పన్నును కార్పొరేషన్ అధికారులు కొన్నేళ్లుగా విధిస్తున్నారు. ఎన్ని సార్లు అడిగినా పట్టించుకోవడంలేదని స్థానికులు డా. పెమ్మసాని వద్ద తమ ఆవేదనను వెళ్లబోసుకున్నారు. రేషన్ వాహనం రాదు, అమ్మఒడి రావట్లేదు జగన్ ప్రభుత్వం పంపిస్తామని చెప్పిన రేషన్ వాహనమే కాదు, అమ్మఒడి కూడా అందట్లేదని బాధితులు ప్రజా శంఖారావంలో టీడీపీ నాయకులకు వివరించారు.

# అధిక విద్యుత్ భారం తో పేదల నడ్డి విరుస్తున్న వైకాపా ప్రభుత్వం...మాజీ ఎమ్మెల్యే దూళిపాళ్ల నరేంద్ర



పొన్నూరు మేజర్ న్యూస్ : వైయస్సార్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత విద్యుత్ చార్జీల పెంపుతో పేదల నడ్డి విరుస్తున్నాడని మాజీ ఎమ్మెల్యే దూళిపాళ్ల నరేంద్ర కుమార్ దుయ్యబట్టారు. తెలుగు దేశం పార్టీ కార్యాలయంలో శనివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూతెలుగుదేశం పార్టీ అధికారంలో ఉన్నప్పుడు కరెంటు కోతలు అనేదే తెలియదన్నారు. వైకాపా ప్రభుత్వం వచ్చాక విద్యుత్ రంగంలో పెట్టుబడులు పెట్టిన వాళ్ళని వేధించారని,విదేశాల వాళ్లు కూడా కేంద్ర ప్రభుత్వానికి లేఖలు రాశారని. వైకాపా ప్రభుత్వం విదేశీవాళ్లు పెట్టుబడులు పెడితే వేధిస్తుంది పిపిఏల రద్దు పేరుతో వాళ్ల మెడల మీద కత్తి పెట్టి రాష్ట్ర ప్రభుత్వం డబ్బులు వసూలు చేసిందని ఆయన దుయ్యబట్టారు. సిద్ధాంతపరంగా రైతుల పొలాలకు స్మార్ట్ మీటర్లు కరెక్ట్ కాదని వ్యతిరేకించామన్నా రు.విద్యుత్ చార్జీల మీద విపరీ తమైన భారం ఈ ప్రభుత్వం వేసింది. 7సార్లు విద్యుత్ ఛార్జీలు పెంచారన్నారు. సర్ చార్జీల పేరుతో వేలకోట్లు దోచుకోవడం జరిగిందన్నారు. జగన్మోహన్ రెడ్డి 2019ఎన్నికలకు ముందు బాదుడే బాదుడు అన్నా రని, అధికారంలోకి వచ్చాక విపరీత మైన భారం ప్రజల మీద వేశారన్నారు .ఇక్కడున్న విద్యుత్ సంస్థలను నిర్వీర్యం చేసి ఎక్కడో గుజరాత్ నుంచి విద్యుత్ కొనుగోలు చేస్తున్నారన్నారు. అదాని లాంటి పెద్ద పెద్ద సంస్థల మీద ఉన్న ప్రేమ ఈ రాష్ట్ర ప్రజల మీద జగన్మోహన్ రెడ్డికి లేదన్నారు. వారి వద్ద విద్యుత్ కనుగోలు చేసి ఈ రాష్ట్ర ప్రజల నెత్తి మీద భారం వేశాడన్నారు. సంక్షేమం పేరుతో రూపాయి వేసి ప్రజల వద్ద పది రూపాయలు వసూలు చేస్తున్నాడన్నారు. 300 యూనిట్లు దాటితే పెన్షన్ రేషన్ రద్దు పేరిట పొన్నూరు నియోజకవర్గంలో ఏడు వేల పెన్షన్లు రద్దు చేశారన్నారు. 2014 నుండి 2019 వరకు పొన్నూరు నియోజకవర్గంలో 124 కోట్లు విద్యుత్ బిల్లులు కట్టడం జరిగింది.ఇప్పుడు జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వంలో ఉన్న నియోజకవర్గ మొత్తం 157 కోట్ల విద్యుత్ బిల్లులకు భారం పెరిగిందని, దాదాపు 32.9కోట్లు భారం ఈప్రభుత్వం ప్రజలపై వేసిందని దుయ్యబట్టారు. 2014లో తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చాక విద్యుత్ సంస్కరణలు ప్రాజెక్టులుతీసుకువచ్చి ఒక పైసా కూడా అదనపు భారం వేయలేదన్నారు. సందర్భంగా విద్యుత్ అధిక భారాల పట్టికను ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో తెదేపా పట్టణ మండల అధ్యక్షులు పటాన్ అహ్మద్ ఖాన్ ,బండ్లమూడి బాబురావు, టి.లక్ష్మీనారాయణ చౌదరి ,పఠాన్ ఫిరోజ్ ఖాన్, షేక్ బాజీ సాహెబ్, మాదాల వెంకటేశ్వరరావు, ఎర్ర సాని శ్రీనివాసరావు, పిన్నమనేని కోటేశ్వం ̆రావు పాల్గొన్నారు.

# గుంటూరు తూర్పుని అభివృద్ధి చేస్తాం : పేమ్మసాని చంద్రశేఖర్



గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో : గుంటూరు తూర్పు నియోజకవర్గం ఇంచార్జి మొహమ్మద్ నసీర్ గారి ఆధ్వర్యంలో టీడీపీ పార్లమెంట్ అభ్యర్థి పేమ్మసాని చంద్రశేఖర్ గారి తో కలిసి ఎన్నికల ప్రచార కోసం ప్రజాశంఖారవం పేరుతో 12,13,14,17,15 డివిజన్ లలో పాదయాత్ర చేయటం జరిగింది ప్రతి ఇంటికి తిరుగుతూ సూపర్ సిక్స్ పథకాలను వివరిస్తూ ప్రజల సమస్యలను తెలుసుకొని వాటిని తెలుగుదేశం పార్టీ అధికారం లోకి రాగానే పరిష్కారిస్తామని హామీ ఇచ్చిన నాయకులు ఈ కార్యక్రమం లో టీడీపీ నాయకులు జాగర్లముడి శ్రీనివాస్ గారు నగర అధ్యక్షుడు దేగల ప్రభాకర్ గారు టీడీపి జనసేన నాయకులు అబ్దుల్ సలీమ్, హఫీజ్,కొణిదెల దుర్గా ప్రసాద్ ఆంజనేయ ప్రసాద్, షేక్ ముజీబ్,తాడిబోయిన బుజ్జి, ఖరీముల్లా, మల్లెంపూడి శ్రీనివాస్ ,పసుపులేటి నరేష్,మొహమ్మదా, షేక్ వహీద్ బ్రహ్మసాని శ్రీను, సురే శ్రీను, రఫీ,శ్రీను నాయక్, కొండయ్య కార్పొరేటర్లు :- యల్లవుల అశోక్,పోతురాజు సమత, ముప్పవరపు భారతి తదితరులు పాల్గొన్నారు.

# కాఫీ దుకాణంలో అగ్నిప్రమాదం



గుంటూరు క్రైం, మేజర్ న్యూస్: గుంటూరు నగరం గాంధీ పార్క్ సమీపంలోని ఓ కాఫీ దుకాణంలో శనివారం అగ్నిప్రమాదం సంభవించింది. ప్రమాదంలో దుకాణంలోని కాఫీ యంత్రాలు పూర్తిగా దగ్ధమైన. సుమారు రెండు లక్షల మేర ఆస్తి నష్టం జరిగి ఉంటుందని అధికారులు అంచనా వేశారు. విషయం తెలిసిన వెంటనే అగ్నిమాపక శాఖ సిబ్బంది అక్కడకు వెళ్లి మంటలు ఆర్పి వేశారు. విద్యుత్ షార్ట్ సర్క్యూట్ వల్ల నే ఈ ప్రమాదం జరిగి ఉంటుందని తెలిసింది.

# శ్రవణానందంగా వీణ కచేరి



గుంటూరు (సంస్కృతికం) మేజర్ న్యూస్ : స్థానిక బ్రాడీపేట ఓంకారక్షేత్రం లో భారతి సంగీత నిలయం ఆధ్వర్యంలో శనివారం జరిగిన వీణ కచేరి ప్రేక్షకులను ఆకట్టుకుంది. ప్రముఖ సంగీత విద్వాంసురాలు ఏ. భారతీదేవి శిష్య బృందం కే. నాగలక్ష్మి, సాయి లక్ష్మి, అనేక కీర్తనలను వీణలపై వీనుల విందుగా పలికించి ఆహుతులను అలరించారు. వీరికి మృదంగంపై జగన్మోహిని వాయిద్య సహకారాన్ని అందించారు ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు కళాకారులను ఘనంగా సత్కరించారు.

# కారు బీభత్సం: ఒకరు మృతి



గుంటూరు క్రైం, మేజర్ న్యూస్: గుంటూరు నగర శివారు అడవి తక్కెళ్ళపాడు గ్రామం సమీపంలో శనివారం కారు బీభత్సం సృష్టించింది. సంఘటనలో ఒక మహిళ మృతి చెందగా... మరొక మహిళ తీవ్రంగా గాయపడింది. నల్లపాడు పోలీస్ స్టేషన్‌కు కూత వేటు దూరంలో ఈ సంఘటన జరగటం దురదృష్టకరం. కర్నూలు జిల్లా జూలకల్లు ప్రాంతానికి చెందిన కొన్ని కుటుంబాలు బతుకుదెరువు కోసం గుంటూరు ప్రాంతానికి వలస వచ్చారు. వీరు నల్లపాడు స్టేషన్ సమీపంలో ని అడవి తక్కెళ్ళపాడు గ్రామం వద్ద నివాసం ఉంటూ మిర్చి కోతలకు వెళుతూ ఉంటారు. మధ్యాహ్నం సమయంలో రోడ్డు పక్కన ఇద్దరు మహిళలు బట్టలు ఉతుకుతూ ఉన్నారు. అదే సమయంలో గొర్ల వారిపాలెం వైపు నుంచి గుంటూరు వస్తున్న కారు వేగ%శీ% అదుపుతప్పి బీభత్సవం సృష్టించింది. సంఘటనలో బట్టలు ఉతుకుతున్న ఇరువురు మహిళల మీదగా కారు దూసుకుపోయింది. సంఘటనలో మల్లె పోగు సునీత (38) అక్కడే మృతిచెందగా, ఆమె సోదరి లత తీవ్ర గాయాలతో బయటపడింది. కారులో ప్రయాణిస్తున్న యువకులు గోరంట్ల, అమరావతి రోడ్డులోని ఆలా ఆసుపత్రి, గుంటూరు రూరల్ ఏటుకూరు గ్రామానికి చెందిన వారిగా పోలీసు గుర్తించినట్లు సమాచారం. వారిలో కొందరు మద్యం మత్తులో ఉన్న ట్లు పోలీసులు గుర్తించారు. సంఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై సాంబశివరావు నాయక్ తెలిపారు.

# ములుకుదురులో బాబు షూరిటీ భవిష్యత్తు గ్యారెంటీ కార్యక్రమం



పొన్నూరు మేజర్ న్యూస్ : మండల పరిధిలోని ములుకుదురు గ్రామంలో శనివారం బాబు షూరిటీ భవిష్యత్తు గ్యారెంటీ కార్యక్రమం జరిగింది. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే ధూళిపాళ్ల నరేంద్ర కుమార్ జనసేనపార్టీ వడ్రాణం మార్కండేయ బాబు తో కలిసి పాల్గొన్నారు. ఇంటింటికి వెళ్లి ప్రజలకు కరపత్రాలు అందిస్తూ రాబోయే ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీకి ఓటు వేయాలని కోరారు. గ్రామ తెదేపా నాయకులతో పటు జనసేన నాయకులు పాల్గొన్నారు.

# కత్తిపద్మారావుమర్యాదపూర్వకంగా కలిసిన అంబటి




పొన్నూరు మేజర్ న్యూస్ : ఆంధ్రప్రదేశ్ దళిత మహాసభ వ్యవస్థాపక అధ్యక్షులు కత్తి పద్మారావు వారి స్వగృహమందు శనివారం పొన్నూరు అసెంబ్లీ నియోజకవర్గ అభ్యర్థి అంబటి మురళీకృష్ణ మర్యాదపూర్వకంగా కలిశారు. పొన్నూరు నియోజకవర్గ అసెంబ్లీ అభ్యర్థిగా రాష్ట్ర వైసీపీ కార్యాలయం నియమించిన సందర్భాన్ని పురస్కరించుకొని అంబటి మురళీకృష్ణ కత్తి పద్మారావు ను కలిశారు. ఈ సందర్భంగా కత్తి పద్మారావు అంబటిని పొన్నూరు నియోజకవర్గం లొ చేస్తున్న అనేక జగన్నామ సంక్షేమ సంగమం కార్యక్రమాలను నియోజకవర్గంలో స్వచ్ఛందంగా నిర్వహిస్తూ ప్రజా సేవ చేస్తున్న అంబటిని ప్రత్యేకంగా అభినందించి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ యొక్క భావజాలంపై తాను రచించిన పుస్తకాలను అంబటికి బహుకరించారు.

# కోటప్పకొండ శ్రీ త్రికోటేశ్వర స్వామి సేవలో సెయింట్ థామస్ స్కౌట్ విద్యార్థులు



పొన్నూరు మేజర్ న్యూస్ : పొన్నూరు పట్టణంలోని సెయింట్ థామస్ కేరళ ఇంగ్లీష్ మీడియం స్కూల్ స్కౌట్ విద్యార్థులు మహాశివరాత్రి ని పురస్కరించు కొని కోటప్పకొండ శ్రీ త్రికోటేశ్వర స్వామి దేవస్థానంలో సేవా శిబిరం నిర్వహించారు. సమాజ సేవ, భక్తి భావాన్ని పెంపొందించే లక్ష్యంతో నిర్వహించిన ఈ శిబిరం ఆలయంలో కార్యక్ర మాలు సజావుగా నిర్వహించడాని కి అవసరమైన వివిధ పనులలో యువ స్కౌట్‌ల చురుకైన ప్రమే యాన్ని చూపారు. అనుభవజ్ఞులైన సలహాదారుల మార్గదర్శకత్వంలో స్కౌట్ విద్యార్థులు ఆలయ ప్రాం గణాన్ని శుభ్రపరచడం, యాత్రికు లకు సహాయం చేయడం, వేడుక సమయంలో రద్దీని నియంత్రిం చడం వంటి కార్యక్రమాలలో ఉత్సాహంగా పాల్గొన్నారు. వారి అచంచలమైన నిబద్ధత, ఆదర్శప్రాయమైన జట్టు కృషి పవిత్ర స్థల సంరక్షణకు దోహదపడటమే కాకుండా సందర్శ కులు, ఆలయ అధికారులపై శాశ్వత ముద్రను మిగిల్చింది. ఈ సందర్భంగా నిర్వాహకులు మాట్లాడుతూ స్కౌట్ విద్యార్థుల నిస్వార్థ సేవకు కృతజ్ఞతలు తెలుపుతూ యువతలో బాధ్యత, సానుభూతిని పెంపొందించడంలో ఇలాంటి కార్య క్రమాలు ఆదర్శంగా ఉంటాయ న్నారు. శిబిరం అంతటా ఆదర్శవంతమైన ప్రవర్తన, అంకిత భావానికి విద్యార్థులను వారు అభినందించారు. శ్రీ త్రికోటేశ్వర స్వామి ఆలయంలో సేవా శిబిరం విజయవంతంగా నిర్వహించిన సెయింట్ థామస్ కేరళ ఇంగ్లీష్ మీడియం హై స్కూల్ విద్యార్థులను ప్రిన్సిపాల్ రోజ్ థామస్ తోపాటు పలువురు అధ్యాపకులు అభినందించారు.

# పర్యావరణ నేస్తమా .! నీవెక్కడ?



**పర్యావరణ నేస్తాలుగా భాసిల్లుతున్న ఇంటి పిచ్చుకలు విలుప్తమవుతున్నాయి. ఒకప్పుడు గ్రామాల్లో గుంపులు గుంపులుగా కనిపించే ఈ పిచ్చుకలు ఇప్పుడుకనుమరుగయ్యాయి. పర్యావరణ సమతుల్యత లోపించడం, ప్రతి పట్టణం, గ్రామాల్లో ఎక్కడపడితే అక్కడ సెల్ టవర్లు విస్తారంగా వ్యాపించడం వల్ల రేడియేషన్ ప్రభావం పెరిగి పిచుకలు అంతరించిపోయాయి పర్యావరణ ప్రేమికులు చెబుతున్నారు. అంతేకాకుండా పంటలకు విస్తారంగా తెగుళ్లు వ్యాపించడం వాటి నివారణకు పలు రకాల ప్రమాదకరమైన పురుగుమందులను పిచికారీ చేయడం వల్ల అలాంటి పొలాల్లో చనిపోయిన పురుగులను తింటున్న పిచ్చుకలు కుప్పలుగా రాలి సరిపోతున్నాయి. ఇంటి పిచ్చుక ప్రపంచంలోని చాలా ప్రాంతాల్లో కనిపిస్తుంది. ఇది పాసేరిడే కుటుంబానికి చెందిన చాలా చిన్న పక్షి., దీని పొడవు సాధారణంగా 16 సెం.మీ బరువు 24-39.5 గ్రాములు ఉంటుంది . ఆడ మగ పక్షులు లేత గోధుమ , బూడిద రంగులో ఉంటాయి మగ పక్షులపై ప్రకాశవంతమైన నలుపు, తెలుపు గోధుమ రంగు గుర్తులు ఉంటాయి. ఈ పిచ్చుకల్లో. సుమారు 25 జాతులు ఉన్నాయి, ఇంటి పిచ్చుక ఎంతో అందంగా ఉంటుంది. అద్భుతమైన గూడును నిర్మించే నైపుణ్యం ఈ పిచ్చుకకే ఉంటుంది. కనుమరుగవుతున్న వీటి జీవన విధానాన్ని గురించి తెలుసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది........**

గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో : ఇంటి పిచ్చుకల జీవనం మానవ నివాసంతో బలంగా ముడిపడి ఉంది. అందమైన,ఈ పిచ్చుకలు.పట్టణ లేదా గ్రామీణ ప్రాంతాలలో ఎలాంటి వాతావరణంలో నైనా నివసించగలవు.. విస్తృతంగా వైవిధ్యమైన ఆవాసాలు, వాతావరణాలలో కనుగొనబడినప్పటికీ, ఇది సాధారణంగా విస్తృతమైనఅటవీప్రాంతాలు, గడ్డి భూములు , ఎడారులు, మానవ అభివృద్ధికి దూరంగా కూడా జీవించగలవు. ఇవి ఎక్కువగా ధాన్యాలు, కలుపు మొక్కల విత్తనాలను చింటూ జీవనం సాగిస్తుంది, కానీ ఇది తిండి తినే విషయంలో చక్కటి విషయాలను. పాటిస్తుంది సాధారణంగా చెట్లు, పచ్చటి వరి పొలాలపై ఉండే కీటకాలు అనేక ఇతర ఆహారాలను తింటుంది. పంటలకు హాని కలిగించే శత్రు పురుగులను తింటూ పంటలను రక్షిస్తూ అందువల్ల ఈ పిచ్చుకలను రైతులు తమ నేస్తాలుగా పురాతన కాలం నుంచి భావిస్తూనే ఉన్నారు పలు రకాల మాంసాహారులైన పెంపుడు పిల్లులు, హాక్స్ అనేక ఇతర దోపిడీ పక్షులు క్షీరదాలు ఈ పిచ్చుకలను వేటాడి పట్టుకుని తింటుంటాయి. గుంపులు గుంపులుగా ఉండే ఈ పిచ్చుకలు ఒకప్పుడు మానవ గృహాల్లో విస్తారంగా ఉండేది. పునుగు గడ్డి, వరిగడ్డి, జమ్మూ, తాటాకుతో ఏర్పాటుచేసిన ఇల్లు, చావిళ్ళలో అద్భుతమైన ప్రతిభతో నిర్మించిన గూళ్ళలో అవి నివాసం ఉంటాయి. ఇళ్లలో నివసించడానికి అవకాశం లేనప్పుడు అవి చెట్లపై కూడా వేలాడే గుళ్ళు కట్టుకుని నివశిస్తాయి. గాలి, వానలకు ఇల్లు, సావిల్లు కూలిపోయినా ఈ పిచ్చుకలకు ఎలాంటి హాని జరగదు. ఇందుకు కారణం పిచ్చుకలు పటిష్టవంతమైన గోళ్లను నిర్మించుకోవటమే. అనేకమంది పర్యావరణ శాస్త్రవేత్తలు ఇప్పటికీ పిచ్చుకలునిర్మించుకుంటున్న గూడు లో ఉన్న నిర్మాణంనైపుణ్యాన్నితెలుసుకోలేకపోయారు.మానవ స్థావరాలతో సంబంధం ఉన్నందున,ఇంటిపిచ్చుక సాంస్కృతికంగా అభివృద్ధి చెందింది. ఇది తరచుగా పెంపుడు జంతువుగా, అలాగే మరికొన్ని జాతుల వారికి ఆహార పదార్థంగా మారింది.. ఒకప్పుడు ఎక్కడపడితే అక్కడ విస్తృతంగా. గణనీయంగా సమృద్ధిగా ఉన్న పిచ్చుకల సంఖ్య నేడు పర్యావరణ సమతుల్యతలో వచ్చిన మార్పుల వల్ల అంతరించి పోతున్నాయి., ఇల్లు పిచ్చుక మధ్యప్రాచ్య ప్రాంతాల్లో మొదటిసారిగా ఆవిర్భవించి. తన ఉనికిని కాపాడుకుంటూ రైతులకు నేస్తాలుగా మారాయి. వ్యవసాయంతో పాటు యురేషియా ఉత్తర ఆఫ్రికాలోని కొన్ని ప్రాంతాలకు తొలిసారిగా బాగా వ్యాప్తి చెందాయి.. 19 వ శతాబ్దం మధ్యకాలం నుండి, ఇది ప్రపంచంలోని చాలా ప్రాంతాలకు విస్తరించి తమ ఉనికిని గణనీయంగా పెంచుకున్నాయి. కానీ ఉత్తర అమెరికా, మధ్య అమెరికా, దక్షిణ దక్షిణ అమెరికా, దక్షిణ ఆఫ్రికా, పశ్చిమ ఆఫ్రికాలో కొంత భాగం, ఆస్ట్రేలియా, న్యూజిలాండ్లో. విస్తరించాయి. ప్రపంచవ్యాప్తంగా అన్ని ద్వీపాలలో అక్కడున్నవాతావరణానికి తగ్గట్లు అవి తమ జీవన విధానాన్ని మార్చుకొని పర్యావరణలో మంచి మిత్రులుగా గుర్తింపు పొందాయి. ఇది 1850 నుండి ఉత్తర యురేషియాలో తన పరిధిని బాగా విస్తరించాయి. 1990 లో ఐస్లాండ్ జపాన్లోని రిషిరి ద్వీపంలో. ఈ పిచ్చుకలు కనిపించడం విశేషం. ఇంటి పిచ్చుక ప్రపంచంలోని చాలా ప్రాంతాల్లో తన ఉనికిని కాపాడుకుంటూ ఇంకా జీవిస్తూనే ఉంది.. ఇది ఎక్కువగా మానవులతో జీవించడానికి అనుకూలమైనవాతావరణాన్ని సృష్టించుకుంది. పరిస్థితులకు అనుగుణగా ఉండటం. యురేషియన్ చెట్టు పిచ్చుకతో పోలిస్తే ఇతర కారకాలు దాని బలమైన రోగనిరోధకప్రతిస్పందనను కలిగి ఉండవచ్చు. ఈ పిచ్చుక ఏ ప్రాంతంలో చేరితే అక్కడ దాని పరిధిని త్వరగా విస్తరించుకోగల.దు, కొన్నిసార్లు సంవత్సరానికి 230 కిమీ (140 మైళ్ళు) కంటేఎక్కువ.ప్రపంచంలోని అనేక ప్రాంతాల్లో, ఇది ఎగురుతూ తిరుగుతుంది. స్థానిక పక్షులకు ముప్పు కలిగిస్తుంది. గ్రీన్లాండ్ వంటి కొన్ని దేశాల్లో ఈ పక్షులు చనిపోయాయి. . 1852 లో న్యూయార్క్ నగరంలో ఇంగ్లాండ్ నుండి ఈ పక్షులను విడుదల చేశారు. వీటిని విడుదల చేసి అప్పటికే ప్రమాదకరిగా ఉన్న లిండెన్ చిమ్మట యొక్క విధ్వంసాలను నియంత్రించారు.. ఉత్తర అమెరికాలో, ఇల్లు పిచ్చుక ఇప్పుడు కెనడాలోని వాయువ్య భూభాగాల నుండి దక్షిణ పనామా వరకు బాగా విస్తరించాయి. ఈ పిచ్చుకలకు అక్కడ వాతావరణం అనుకూలంగా ఉన్నట్లు తెలుస్తోంది. ఆ ఇది ఖండంలో అత్యంత సమృద్ధిగా ఉన్న పక్షులలో ఒకటి. హౌస్ పిచ్చుకను మొట్టమొదట ఆస్ట్రేలియాకు 1863 లో మెల్బోర్న్లో పరిచయం చేశారు ఖండం యొక్క తూర్పు భాగంలో కేప్ యార్క్ , రాష్ట్రంలో కనిపించే ప్రతి ఇంటి పిచ్చుకను చాలావరకు చంపేశారు. . 1859 లో న్యూజిలాండ్‌కి హౌస్ పిచ్చుకలు వచ్చాయి. అక్కడ నుండిహవాయితో సహా పసిఫిక్ ద్వీపాలలో చా లా వ ం క ు చే ం ు క ు న్నా ు ం ు ు దక్షిణఆఫ్రికాలో,యూరోపియన్ ఉపజాతుల పక్షులు (పి. డి. డొమెస్టియస్) మరియు భారతీయ ఉపజాతులు (పి. డి. ఇండికస్) 1900 చేరాయి. పక్షులు పి. డి. దేశీయ పూర్వీకులు కొన్ని పట్టణాలకు పరిమితం చేయగా, పి. డి. ఇండికస్ పక్షులువేగంగావ్యాపించాయి,1980లలోటాంజానియాకు చేరుకున్నాయి. ఈ వేగవంతమైన వ్యాప్తి ఉన్నప్పటికీ, కేప్ పిచ్చుక వంటి స్థానిక బంధువులు కూడాపట్టణఆవాసాలలోసంభవిస్తారు. దక్షిణ అమెరికాలో, ఇది మొట్టమొదట 1870 లో బ్యూనస్ ఎయిర్స్ సమీపంలో కనిపించినట్లు చెబుతారు. ఖండంలోని దక్షిణభాగంలోచాలావరకు వ్యాపించాయి. ఇది ఇప్పుడు టియెర్రా డెల్ ఫ్యూగో నుండి అమెజాన్ బేసిన్. వరకు ఉన్నాయి.

## అస్తవ్యస్తంగా మారిన డ్రైనేజీ వ్యవస్థ



పొన్నూరు మేజర్ న్యూస్ : పొన్నూరు పట్టణంలో డ్రైనేజీ వ్యవస్థ సక్రమంగా లేకపోవడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొంటు న్నారు. పొన్నూరు పట్టణానికి దగ్గరలో తుంగభద్ర డ్రైన్ ప్రవహిస్తున్నప్పటికీ దాన్ని అనుసంధానించే కాలువను నిర్మాణం సక్రమంగా జరగకపోవడంతో పొన్నూరు పట్టణంలో డ్రైనేజీ ఎక్కడికక్కడ నిలిచిపోయి రోడ్లపై సైతం ప్రవహిస్తూ ఉండటం తో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. డ్రైనేజీ వ్యవస్థ సక్రమంగా లేని కారణంగా ఇస్లాంపేటలో మురుగునీరు రోడ్డుపైకి చేరడంతో అక్కడ ఉన్న ప్రజలు తీవ్ర అనారోగ్యాలకు గురవుతున్నారు. ప్రజల ఆరోగ్యరీత్యా వెంటనే డ్రైనేజీలను సక్రమంగా ప్రవహించే విధంగా మున్సిపల్ అధికారులు చర్యలు చేపట్టాలని పలువురు కోరుతున్నారు.

## లోకేష్ బాబులు కలిసిన వద్రాణం హరిబాబు



గుంటూరు రూరల్, మేజర్ న్యూస్: టిడిపి రాష్ట్ర కార్యదర్శి మరియు గుడివాడ మరియు గన్నవరం నియోజకవర్గాల పరిశీలకులు వద్రాణం హరిబాబు హైదరాబాద్ లోని నివాసంలో యువనేత టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ ను శనివారం మర్యాద పూర్వకంగా కలిసి ప్రస్తుత రాజకీయ పరిస్థితుల గురించి చర్చించారు. ఈ సందర్భంగా వద్రాణం హరిబాబు మాట్లాడుతూ గుంటూరులోని రాజకీయ పరిస్థితులు, పార్టీ సంస్థాగత నిర్మాణం వంటి అంశాలను యువనేతకు వివరించారు. వైసిపి నాయకుల అక్రమాలు, దోపిడీల గురించి వివరించారు. ఓటర్ లిస్టులో అవకతవకలకు పాల్పడి దొడ్డిదారిన ఎన్నికల్లో గెలవాలని వైసిపి నాయకులు అక్రమాలకు పాల్పడుతున్నారని లోకేష్ బాబుకి వివరించారు. వైకాపా అధికారంలోకి వచ్చాక రాష్ట్రం అంధకారంలోకి వెళ్ళింది. అన్ని వర్గాల ప్రజలు జగన్ చేతిలో మోసపోయారు. ఫ్యాను రెక్కలు విరిచేందుకు ప్రజలు సిద్ధమయ్యారు.. వైసిపి నుండి ప్రజలను కాపాడుకోవడంతో పాటు రానున్న ఎన్నికల్లో టిడిపి జనసేన ఉమ్మడి పార్టీని అధికారంలోకి తీసుకొచ్చే విధంగా కృషి చేయాలనీ యువనేత లోకేష్ బాబు టిడిపి రాష్ట్ర కార్యదర్శి వద్రాణం హరిబాబుకి సూచించారు.

## ఆంధ్రప్రదేశ్ ప్రజల ఆకాంక్షలను నెరవేరుస్తాం

గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో : ఏపీ రాజకీయాల్లో సరికొత్త అధ్యాయం మొదలైంది. దశాబ్దకాలం నాటి ఎన్నికల ముఖచిత్రం తిరిగి పునరావృతమైంది. 2014 సార్వత్రిక ఎన్నికల్లో కలిసి కట్టుగా ఎన్నికలకు వెళ్లి అధికారాన్ని చేజిక్కించుకున్న తెలుగుదేశం – భాజపా – జనసేన పార్టీలు.. మళ్లీ జతకట్టాయి. 3 పార్టీల మధ్య పొత్తు కుదిరిన వేళ ముఖ్యనేతల స్పందనలు ఇలా ఉన్నాయి. ఎన్డీయే బలమైన రాజకీయ వేదిక: అమిత్ షా తెలుగుదేశం, భాజపా, జనసేన కూటమి ఆంధ్రప్రదేశ్‌లో ప్రజల ఆకాంక్షలను వేగంగా నెరవేర్చుతుందని కేంద్ర హోంమంత్రి అమిత్ షా పేర్కొన్నారు. ప్రధాని మోదీ నాయకత్వంపై తమకున్న నమ్మకాన్ని చాటుతూ తెదేపా, జనసేన పార్టీలు ఎన్డీయేలో చేరాయన్నారు. చంద్రబాబు, పవన్ కల్యాణ్‌లను కూటమిలోకి స్వాగతిస్తున్నామన్నారు. మోదీ దార్శనికత, నాయకత్వంలో ఎన్డీయే బలమైన రాజకీయ వేదికగా అభివృద్ధి చెందుతోందని చెప్పారు. ఎన్డీయేలో చేరడం సంతోషంగా ఉంది: చంద్రబాబు ఏపీ, దేశానికి సేవ చేయడం కోసమే మూడు పార్టీల మధ్య పొత్తు కుదిరిందని తెదేపా అధినేత చంద్రబాబు తెలిపారు. మోదీ, అమిత్ షా, జేపీ నడ్డా, పవన్ కల్యాణ్‌తో కలిసి ఆంధ్రప్రదేశ్‌లో ప్రజా ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తామని ధీమా వ్యక్తం చేశారు. అభివృద్ధిలో కొత్త శకానికి నాంది పలికే సమయం కోసం ఎదురు చూస్తున్నామన్నారు. తెలుగు ప్రజల సంక్షేమానికి తెదేపా కట్టుబడి ఉందన్నారు. ఏపీ ప్రజలకు సేవ చేసేందుకు చరిత్రాత్మకమైన ఈ కూటమిని ఆశీర్వదిస్తారనే నమ్మకం తనకు ఉందన్నారు. మళ్లీ ఎన్డీయేలో చేరడం సంతోషంగా ఉందని తెలిపారు. ఆంధ్రప్రదేశ్ ప్రజల ఆకాంక్షలను నెరవేరుస్తాం: అమిత్ షా, చంద్రబాబు, పవన్ వైకాపా అరాచకాలకు.. మోదీ నాయకత్వంలో ముగింపు పలుకుదాం: పవన్ తమను ఎన్డీయేలో భాగం చేసినందుకు ప్రధాని మోదీ, అమిత్ షా, జేపీ నడ్డాకు జనసేన అధినేత పవన్ కల్యాణ్ ధన్యవాదాలు తెలిపారు.

# న్యాయ వృత్తికి అభివందనం – డా. పెమ్మసాని



గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో : 'న్యాయానికి అన్యాయం జరక్కుండా న్యాయ దేవతను కంటికి రెప్పలా కాపాడుతున్న న్యాయవాదులకు అభివందనం.' అని టీడీపీ నాయకులు డా. పెమ్మసాని చంద్రశేఖర్ తెలిపారు. గుంటూరు జిల్లా టిడిపి కార్యాలయంలో గుంటూరు జిల్లా బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్ చుక్కపల్లి రమేష్ సభా అధ్యక్షతన శనివారం జరిగిన న్యాయవాదుల ఆత్మీయ సమావేశానికి పెమ్మసాని ముఖ్య అతిథిగా హాజరయ్యారు. కార్యక్రమంలో ముందుగా ఎన్టీఆర్ విగ్రహానికి పెమ్మసాని పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఏ రాష్ట్రంలో, దేశంలో లేని విధంగా జగన్ తన పాలనను సాగిస్తున్నారన్నారు. న్యాయ మూర్తులు, న్యాయవాదులపై దాడులు చేయించిన వ్యక్తి జగన్ అని, ఎన్ని కేసులు పెట్టినా, అరెస్టులు చేయించినా వెనకడుగు వేయక, ఎదురుతిరిగిన ఘనత న్యాయవాదులదేనని ఆయన తెలిపారు. జగన్ ప్రభుత్వం ఈ భూహక్కు చట్టం ఎవరికోసం తీసుకొచ్చారు అన్నది నేటికీ ప్రశ్నార్థకమే అన్నారు. ఇప్పటికే ఎన్నో దౌర్జన్యాలు అరాచకాలు సృష్టించిన ఈ జగన్ ప్రభుత్వం చేతికి భూసేకరణ హక్కు చట్టం కూడా వెళితే సామాన్యుడు బతకలేని పరిస్థితి వస్తుందని తెలిపారు. ఇలాంటి ఘోరాలు జరగకుండా ఉండాలనే ఉద్దేశంతోనే ఆనాడు ఎన్టీఆర్ ముందు జాగ్రత్త కొద్దీ పటేల్, పట్వారి వ్యవస్థను రద్దు చేశారని గుర్తు చేశారు. కాగా 40 ఏళ్ల తర్వాత ఈ జగన్ తిరిగి అదే వ్యవస్థను అమలు చేస్తున్నారని, న్యాయవాదులు పోరాడుతున్న ఈ అంశానికి తాను కూడా పోరాటం చేస్తానని, పార్లమెంట్లో సైతం తన వంతు ధర్మపోరాటం చేస్తానని పెమ్మసాని స్పష్టం చేశారు. రాబోయే ఎన్నికలు కురుక్షేత్రంగా జరిగిన సరే తాను అద్దుకోగలనని, అయితే లాయర్లు కూడా తమ వంతు సాయం రాబోయే ప్రజా ప్రభుత్వ పాలన కోసం అందించాలని కోరారు. అలాగే బార్ అసోసియేషన్ అధ్యక్షుడు కేవీకే సురేష్ మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వం అమల్లోకి తెచ్చిన భూహక్కు చట్టంపై 60 రోజులుగా తాము పోరాటం చేస్తున్నామన్నారు. ప్రతిపక్ష నాయకులు ఎందరో తమ పోరాటానికి మద్దతిస్తున్నారు. టిడిపి జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడు కూడా తమ పోరాట శిబిరాన్ని సందర్శించారని, టిడిపి ప్రభుత్వం వచ్చాక కచ్చితంగా సహకరిస్తామని తెలిపారన్నారు. డాక్టర్ పెమ్మసాని కూడా తమ పోరాట శిబిరాన్ని ఒకసారి సందర్శించాలని ఈ సందర్భంగా ఆయన కోరారు. అనంతరం రాష్ట్ర టీడీపీ లీగల్ సెల్ అధ్యక్షుడు దొడ్డాల కోటేశ్వరరావు మాట్లాడుతూ ప్రజలందరికీ సేవ చేయాలనే తలంపుతో పెమ్మసాని వచ్చారని తెలిపారు. ఈ జగన్ కు పోలీసుల అండ ఉంటే టిడిపికి లాయర్ల అండ ఉందని, ఆ పోలీసుల్ని కూడా తరిమికొట్టిన ఘనత గుంటూరు జిల్లా లాయర్లదేనని ఆయన చెప్పారు. ప్రతీ పోలింగ్ బూత్ లోను ప్రశ్నించే గొంతు గల లాయర్లు బూత్ ఏజెంట్లుగా ఉంటే టిడిపి ప్రభుత్వం కచ్చితంగా వస్తుందని ఆయన తన అభిలాషను వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఐటీడీపీ స్టేట్ కో–ఆర్డినేటర్ శాఖమూరి రేవతి, జి బి ఏ ప్రెసిడెంట్ కెవికె సురేష్, రాష్ట్ర టిడిపి లీగల్ సెల్ అధ్యక్షుడు పోసాని వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## మత అసహనం మోదీ అస్త్రం ..కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి జక్కా రవీంద్రనాథ్



పొన్నూరు మేజర్ న్యూస్ : యుగాలుగా భారతీయ పరమత సహనానికి భారత దేశం కేంద్రబిందువుగా ఉంటూ ప్రపంచానికి మార్గదర్శిగా ఉండగా మోదీ మతోన్మాద రాజకీయాలతో దేశంలో భిన్న వర్గాల మధ్య అభద్రతా భావం నెలకొందని పొన్నూరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులు జక్కా రవీంద్రనాథ్ పేర్కొన్నారు. రంజాన్ నెల ఆరంభ ప్రార్థనలలో ఉన్న ముస్లిం సోదరులపై ఢిల్లీ పోలీసులు ప్రవర్తించిన తీరును ఖండిస్తూ ఏర్పాటుచేసిన సమావేశం జక్కా రవీంద్రనాథ్ మాట్లాడుతూ హిందూ – హిందూయేతర మతాల మధ్య చిచ్చు పెట్టి తమ రాజకీయ పబ్బం గడుపుకుంటున్న బిజెపి ని, బిజెపి తో పొత్తులో ఉన్న టీడీపీ, జనసేన మరియు వైసీపీలను ప్రజలు ముఖ్యంగా మైనారిటీ, దళిత వర్గాలు తిరస్కరించాలని, ముస్లిం మరియు దళితులపై బీజేపీ ప్రభుత్వం చూపుతున్న వివక్ష తొలగి, ప్రజాస్వామ్యం పునరుద్ధరించబడాలంటే కాంగ్రెసుతోనే సాధ్యమని, మోదీ ప్రభుత్వాన్ని కూల్చటానికి రానున్న ఎన్నికలు కీలకమని, కావున ప్రజలు ఓటుతో ఈ మతోన్మాదులకు బుద్ధిచెప్పాలని కోరారు.

## పదవికే వన్నె తెచ్చిన మహనీయుడు దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి



పెదకాకాని మేజర్ న్యూస్ : పదవికే వన్నెతెచ్చిన మహనీయుడు దివంగత ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డిని రాజ్యసభ సభ్యులు ఆళ్ల అయోధ్య రామిరెడ్డి అన్నారు. శనివారం మండల పరిధిలోని ఎన్ని గంటలకు గ్రామంలో వివిధ అభివృద్ధి పనులకు ప్రారంభించి శంకుస్థాపన చేశారు. అనంతరం పెదకాకాని సెంటర్లో ఉన్న దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రాష్ట్రంలో ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టి అమలు చేసిన ఘనత ఆయనకే దక్కిందని,ప్రజల హృదయాలలో నిలిచిన మహా నేతని కొనియాడారు. కార్యక్రమంలో పొన్నూరు నియోజకవర్గ శాసనసభ్యులు, గుంటూరు పార్లమెంట్ నియోజకవర్గం కిలారి వెంకట రోశయ్య, పొన్నూరు నియోజకవర్గం సమన్వయకర్త అంబటి మురళీకృష్ణ, గ్రామ సర్పంచ్ స్వరూప రాణి, ఎన్ఎస్ఎమ్ఈ స్టేట్ డైరెక్టర్ భీమవరం విజయలక్ష్మి, జడ్పీటీసీ సభ్యురాలు గోళ్ళ జ్యోతి, ఎంపీపీ తుళ్ళిమిల్లి శ్రీనివాసరావు, మండల కన్వీనర్ మురళీమోహన్ రెడ్డి, ఎంపీటీసీలు, చైర్మన్ అమ్మిశెట్టి శివశం కరరావు,ఆయా గ్రామాల సర్పంచులు, వైసిపి నాయకులు గోళ్ళ శ్యాం ముఖర్జీ బాబు, ఆలపాటి రాఘవ, కృష్ణారెడ్డి, బందెల ఉదయ శంకర్, సయ్యద్ సుభాని, బండ్లమూడి భాను కిరణ్, భాషీద్, కొంకి రామారావు,వైసీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## చేబ్రోలు లో చలివేంద్రం ప్రారంభం



చేబ్రోలు, మేజర్ న్యూస్ : వేసవి దాహార్తిని తీర్చేందుకు చేబ్రోలు అంబేద్కర్ కమిటీ ఆధ్వర్యంలో నూతన అంబేద్కర్ విగ్రహం వద్ద ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం ఉపకులపతి పట్టేటి రాజశేఖర్ శనివారం నూతనంగా చలివేంద్రాన్ని ప్రారంభించారు. సమాజంలో పేద వర్గాలకు అండదండలుగా ఉండే గల్లా జ్ఞాన శేఖర్ సారధ్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో ఉపకులపతి మాట్లాడుతూ రానున్న వేసవి ఎద్దడిని దృష్టిలో ఉంచుకుని, పౌరుల దాహార్తిని తీర్చేందుకు తీసుకున్న ఈ నిర్ణయం హర్షించదగ్గదని, ఇందుకు సహకరించిన ప్రతి ఒక్కరిని అభినందిస్తున్నానని అన్నారు. ఇంకా ఈ కార్యక్రమంలో అంబేద్కర్ చైర్ అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ కనపర్తి అబ్రహం లింకన్ ,న్యాయవాది మధిర నాగేశ్వరరావు, ప్రొఫెసర్ బట్టు నాగరాజు, విగ్రహ కమిటీ సభ్యులు దాసరి రత్నరాజు, డాక్టర్ బొనిగల సంగీతరావు, కట్టా లెనిన్, ముత్తయ్య ,మాణిక్యం, తదితరులు పాల్గొన్నారు.